News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :91 | ఖమ్మం | శనివారం, మే 16, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# జహీరాబాద్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్


**రూ.650 కోట్ల పెట్టుబడితో భారీ ఫుడ్ ఇండస్ట్రీ**

**దామోదరతో కలసి ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు**

**త్రీ ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం అని వెల్లడి**

3



## తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపునకు

# ప్రత్యేక కమిటీ

**డాక్టర్ కేశవరావు చైర్మన్‌గా నియామకం**

ఉద్యమ త్యాగాలు, సేవలకు అధికారిక గుర్తింపు కల్పించనున్న ప్రభుత్వం

2

# బండి సంజయ్‌పై దుష్ప్రచారం ఆపండి

**ఆయన ప్రతిష్టను దెబ్బతీసే పోస్టులు, వీడియోలను తక్షణమే తొలగించాలి**

**సిటీ సివిల్ కోర్టు కీలక ఉత్తర్వులు**

2




2

# న్యాయం కోసమే మా పోరాటం

**కన్నీటి పర్యంతమైన బండి భగీరథ బాధిత బాలిక తల్లి**

**కుమార్తె భద్రత, గౌరవంపై ఆందోళన..**

**నిందితుడిని కఠినంగా శిక్షించాలని సుదీర్ఘ లేఖ విడుదల**



# పెట్రో ధరల పెంపు అనివార్యం

**కాంగ్రెస్, బీఆర్ఎస్‌వి పనీపాటలేని విమర్శలు**

**మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

**ఉద్యమ కెరటం, హైదరాబాద్:** పెట్రోల్, డీజిల్ ధరల పెంపును అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు రాజకీయంగా వాడుకొంటున్నాయని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఈ రెండు పార్టీలకు పనీపాట లేదని.. అందువల్లే ఈ తరహా ఆరోపణలు చేస్తున్నాయంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దయచేసి ఆ యా పార్టీల నేతల మాటలు విని మోసపోవద్దంటూ ప్రజలకు స్పష్టం చేశారు.

మిగతా 3 లో



## గూడులేని ప్రతి పేద కుటుంబానికి

# సొంత ఇల్లు

**ఇందిరమ్మ ఇండ్ల మంజూరు నిరంతర ప్రక్రియ**

**జూన్ 2 నుంచి ఆదిలాబాద్‌లో రెండో విడత ప్రారంభం**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**ఉద్యమ కెరటం, హైదరాబాద్, మే 15:** పేద కుటుంబానికి సొంత ఇల్లు అనేది కేవలం నివాసం మాత్రమే కాదని, అది ఆత్మగౌరవానికి, భద్రమైన భవిష్యత్తుకు ప్రతీక అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తోందని స్పష్టం చేశారు. శుక్రవారం హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాలకు చెందిన ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, హౌసింగ్, రెవెన్యూ, ఫారెస్ట్ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడారు.

మిగతా 2 లో

# హైదరాబాద్‌కు 'హైస్పీడ్' వెలుగులు

**ముంబై, బెంగళూరు, చెన్నైలకు బుల్లెట్ రైళ్లు!**

**ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సీఎస్ రామకృష్ణారావు ఆదేశం**

3



# 2034 వరకు నేనే సీఎం

## ఆ తర్వాత జాతీయ రాజకీయాల్లోకి..

రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యంగా పనిచేస్తా

రాహుల్ తర్వాత సెకండ్ ప్లేస్ ఆక్రమిస్తా

మరోమారు రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

> సీఎం రేవంత్ రెడ్డి తన రాజకీయ ప్రస్థానంపై మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాబోయే పదేళ్ల పాటు అంటే 2034 వరకు సీఎంగా తానే కొనసాగుతానని, ఆ తర్వాత జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశిస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని దేశ ప్రధానిని చేయడమే తన ప్రధాన లక్ష్యమని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.



**ఉద్యమ కెరటం, హైదరాబాద్, మే 15:** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. 2034లో రాష్ట్రంలో కాంగ్రెస్‌ను గెలిపించి జాతీయ రాజకీయాల్లోకి వెళ్తానని చెప్పారు. అప్పటి వరకు తానే సీఎంగా ఉంటానన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని ప్రధానిని చేయడమే తన లక్ష్యమని చెప్పారు. జాతీయ రాజకీయాల్లోకి వెళ్లి రాహుల్ తర్వాతి స్థానంలో ఉంటానని వ్యాఖ్యానించారు. దేశంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడమే రాహుల్ గాంధీ లక్ష్యమన్నారు. ఆయనకు ప్రధాని కావాలనే కోరిక లేదని.. ఆ పదవికి పోటీ పడాలని తాను ఒప్పించానని రేవంత్ చెప్పారు. గాంధీ కుటుంబానికి దేశం పట్ల విశ్వాసం ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తనకు చాలా చొరవ ఉందని పేర్కొన్నారు. తన గీత తాను దాటనని స్పష్టం చేశారు.

## బండి సంజయ్ కుమారుడిని అప్పగించాలి



2

**నైతికత నిరూపణలకు ఇదే సమయం**

**పారిపోవడం సరికాదు**

**కుమారుడి తీరుతో తండ్రికి తలవంపులు..**

**సీఎం రేవంత్ రెడ్డి**

# జూన్ 21న 'నీట్' రీ-ఎగ్జామ్


ప్రశ్నపత్రం లీకేజీతో రద్దయిన పరీక్షకు కొత్త షెడ్యూల్ విడుదల

గతేడాది లీక్ మాఫియాపై సీబీఐ దృష్టి

వచ్చే ఏడాది నుంచి పూర్తిగా ఆన్‌లైన్ విధానం: కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్

4





# పెట్రో, డీజిల్ ధరల పెరుగుదల

4

**లీటర్‌పై కనీసంగా రూ.3 పెంపు**


**ధరలు పెంచుతూ ఆయిల్ కంపెనీల నిర్ణయం**




# తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపునకు ప్రత్యేక కమిటీ

## డాక్టర్ కేశవరావు చైర్మన్‌గా నియామకం

### ఉద్యమ త్యాగాలు, సేవలకు గుర్తింపు కల్పించనున్న ప్రభుత్వం



**హైదరాబాద్, మే 15:** తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారుల సేవలు, త్యాగాలను అధికారికంగా గుర్తించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తూ సాధారణ పరిపాలన శాఖ శుక్రవారం జీఓ ఆర్టీ నం.679 జారీ చేసింది. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రాణత్యాగాలు చేసినవారు, శారీరక వైకల్యానికి గురైనవారు, జైలు జీవితం గడిపినవారు, వివిధ రూపాల్లో ఉద్యమంలో పాల్గొన్నవారిని గుర్తించి వారికి గౌరవం కల్పించాలనే డిమాండ్ చాలా కాలంగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసింది. ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె. కేశవరావును కమిటీ చైర్మన్‌గా నియమించారు. సభ్యులుగా మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, ఎమ్మెల్సీ విప్ అద్దంకి దయాకర్, మాజీ ఎమ్మెల్సీ ఎస్. రాములు నాయక్, మోతె శోభన్ రెడ్డి నియమితులయ్యారు. సాధారణ పరిపాలన శాఖ పొలిటికల్ సెక్రటరీ కమిటీ కన్వీనర్‌గా వ్యవహరించనున్నారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేందుకు అనుసరించాల్సిన స్పష్టమైన ప్రమాణాలను రూపొందించడం కమిటీ ప్రధాన బాధ్యతగా ప్రభుత్వం పేర్కొంది. ఆ ప్రమాణాల ఆధారంగా ఉద్యమకారుల జాబితాను సిద్ధం చేసి, వారికి ఇవ్వాల్సిన గుర్తింపు, గౌరవం, సౌకర్యాలపై ప్రభుత్వానికి సిఫారసులు చేయనుంది. అవసరమైతే కమిటీ వివిధ శాఖల అధికారులను పిలిపించుకుని సమాచారం సేకరించవచ్చు. సమావేశాలు నిర్వహించవచ్చు. ఇతర నిపుణులు, వ్యక్తులను కూడా సంప్రదించవచ్చు. కమిటీ తన నివేదికను వీలైనంత త్వరగా ప్రభుత్వానికి సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కమిటీ పనితీరుకు అవసరమైన సహకారం అందించాలని అన్ని శాఖల కార్యదర్శులు, అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

# బండి భగీరథ పోక్సో కేసులో సోషల్ మీడియాలపై కేసులు

### బాలల సంక్షేమ కమిటీ ఫిర్యాదుతో రంగంలోకి పోలీసులు

**హైదరాబాద్, మే 16:** బండి భగీరథ్ పోక్సో కేసులో బాధిత బాలిక, ఆమె కుటుంబ సభ్యుల వివరాలను బహిర్గతం చేసిన సోషల్ మీడియా నిర్వాహకులపై పోలీసులు కేసులు నమోదు చేశారు. బాధితురాలి ఫోటోలు, వీడియోలు, ఆమె తల్లిదండ్రుల వివరాలను వైరల్ చేసిన పలు ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, యూట్యూబ్ ఛానళ్లపై చర్యలు తీసుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా బాధిత కుటుంబం వివరాలు బహిర్గతమయ్యేలా సోషల్ మీడియాలో పోస్టులు ప్రసారం కావడంపై మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా బాలల సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ తీవ్రంగా స్పందించారు. బాధితురాలి గోప్యతను దెబ్బతీస్తూ ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. నిబంధనలను ఉల్లంఘించిన పలు సోషల్ మీడియా ఖాతాలను పోలీసులు ఇప్పటికే గుర్తించారు. వాటికి సంబంధించిన యుఆర్‌ఎల్ లను సేకరించి ఉన్నతాధికారులు, సంబంధిత సంస్థలకు పంపించారు. ఈ ఖాతాలను నిర్వహిస్తున్న వ్యక్తులను గుర్తించే ప్రక్రియ వేగవంతమైంది. పోక్సో చట్టం ప్రకారం బాధితుల వివరాలను బయటపెట్టడం తీవ్రమైన నేరమని, ఇలాంటి పోస్టులను షేర్ చేసినా లేదా ప్రసారం చేసినా శిక్ష తప్పదని పోలీసులు స్పష్టం చేశారు. సోషల్ మీడియా వేదికగా బాధిత బాలిక వ్యక్తిగత సమాచారాన్ని వైరల్ చేస్తున్న వారిపై నిఘా ఉంచామని, చట్టాన్ని అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. బాధితురాలి భవిష్యత్తు, భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని వారు కోరారు.

# క్యాన్సర్‌పై 'అట్లాస్' విడుదల

### సీఎం రేవంత్‌కు నివేదిక అందజేసిన నోరి దత్తాత్రేయుడు

**హైదరాబాద్, మే 15 :** తెలంగాణలో క్యాన్సర్ వ్యాధి వ్యాప్తి, ప్రభావంపై సమగ్ర సమాచారంతో రూపొందించిన 'క్యాన్సర్ అట్లాస్ ఆఫ్ తెలంగాణ' నివేదికను ప్రభుత్వ సలహాదారు, ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణుడు డాక్టర్ నోరి దత్తాత్రేయుడు సీఎం రేవంత్‌రెడ్డికి అందజేశారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో జరిగిన కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, సీఎంవో ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టియానా జెడ్ చోంగ్తూ పాల్గొన్నారు. తెలంగాణలో క్యాన్సర్ పరిస్థితులపై సమగ్ర నివేదిక రూపొందించినందుకు డాక్టర్ నోరి దత్తాత్రేయుడిని ముఖ్యమంత్రి అభినందించారు. క్యాన్సర్‌పై పోరాటంలో ఈ అట్లాస్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో క్యాన్సర్ అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, వ్యాధి వ్యాప్తికి గల కారణాలను అధ్యయనం చేయడానికి ఈ నివేదిక దోహదపడుతుందని సీఎం తెలిపారు. నివేదికలో పొందుపరిచిన డేటా ఆధారంగా అవసరమైన ప్రాంతాల్లో ప్రత్యేక స్క్రీనింగ్ సెంటర్లు ఏర్పాటు చేసే అవకాశం ఉంటుందన్నారు. హైదరాబాద్‌కే పరిమితం కాకుండా, క్యాన్సర్ బాధితులు అధికంగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక ఆస్పత్రులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సీఎం వెల్లడించారు. అలాగే ఆరోగ్యశ్రీ పథకం కింద కార్పొరేట్ ఆస్పత్రుల్లో క్యాన్సర్ చికిత్సను మరింత సమర్థవంతంగా అందించాలని అధికారులకు సూచించారు.



# 2034 వరకు నేనే ముఖ్యమంత్రిని

మొదటి పేజీ తరువాయి

శుక్రవారం హైదరాబాద్ వేదికగా సీఎం మాట్లాడారు. టీడీపీలో పదేళ్ల పనిచేశానని.. సీఎం చంద్రబాబు ఇప్పటికి తనను గౌరవిస్తారని ప్రస్తావించారు. పార్టీని వదిలిపెట్టిన తర్వాత నాయకుల మధ్య మంచి సంబంధాలు ఉండటం చాలా అరుదని తెలిపారు.. పార్టీని వదిలిపెట్టే సమయంలో విజయవాడకు వెళ్లి చంద్రబాబుకు చెప్పి వచ్చానని గుర్తుచేశారు.. కాంగ్రెస్‌ను దేశంలో అధికారంలోకి తేవాలని రాహుల్ గాంధీకి లక్ష్యం ఉందని...కాని ప్రధాని కావాలన్న లక్ష్యం లేదని స్పష్ట చేశారు. వికారాబాద్‌లో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో ప్రధాని పదవి తీసుకోవాలని తానే రాహుల్ గాంధీకి చెప్పి ఒప్పించానని ప్రస్తావించారు. ఇప్పుడు జనం స్విగ్గి పాలిటిక్స్ కోరుకుంటున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఇండియా కూటమి నుంచి ప్రధాని అభ్యర్థి రాహుల్ గాంధీనే



అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ముందు ప్రకటించి తర్వాత ఇండియా కూటమిని ఒప్పిస్తామని తెలిపారు. ఇండియా కూటమి తరుపున ఒక పాలసీ డాక్యుమెంటును తీసుకువచ్చి ప్రజలను తీర్పు ఇవ్వమని కోరతామని అన్నారు. 2024 నుంచి 2034 వరకు కాంగ్రెస్‌కు అధికారం ఇస్తారని చెప్పుకొచ్చారు.. 2034 వరకు తాను తెలంగాణలోనే ఉంటానని.. ఈ ప్రజల కోసమే పనిచేస్తానని తెలిపారు. పదిశాతం జీడీపీని తెలంగాణ దేశానికి ఇచ్చేలా పనిచేస్తానని స్పష్టం చేశారు. 2034 వరకు తానే ముఖ్యమంత్రినని చెప్పుకొచ్చారు. 2034 తర్వాత తాను ముఖ్యమంత్రిగా ఉండనని.. తర్వాత తరానికి అవకాశం ఇస్తానని తెలిపారు. దేశానికి కూడా సేవలందిస్తా అని.. తన అనుభవాన్ని దేశం కోసం పంచుతానని చెప్పుకొచ్చారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేసిన తర్వాత.. ఆయన ఏ బాధ్యతలు అప్పగించిన తీసుకుంటానని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# బండి సంజయ్ కుమారుడిని అప్పగించాలి

### నైతికిత నిరూపణలకు ఇదే సమయం: రేవంత్

**హైదరాబాద్, మే 15:** పోక్సో కేసులో నిందితుడిగా ఉన్న బండి భగీరథ్ పోలీసులకు దొరకకుండా పరారీలో ఉండటం సరికాదని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ తన నైతిక బాధ్యతను చాటుకుంటూ, తక్షణమే తన కుమారుడిని పోలీసులకు అప్పగించాలని ఆయన సూచించారు. అలా చేయడం వల్ల బండి సంజయ్ గౌరవం పెరుగుతుందని సీఎం వ్యాఖ్యానించారు. ఎలాంటి కేసులనైనా చట్టబద్ధంగా, ధైర్యంగా ఎదుర్కోవాలని.. పారిపోవడం వల్ల సమస్యలకు పరిష్కారం లభించదని సీఎం హితవు పలికారు. "తప్పయినా, ఒప్పయినా నిలబడి సమాధానం చెప్పాలి. పారిపోవడం వల్ల మరింత అప్రతిష్ట వస్తుంది" అని ఆయన పేర్కొన్నారు. బండి సంజయ్ కింది స్థాయి నుంచి కష్టపడి పైకి ఎదిగిన నాయకుడని, అయితే తన కుమారుడి ప్రవర్తన కారణంగా ఆయనకు ఇప్పుడు తలవంపులు వచ్చాయని సీఎం వ్యాఖ్యానించారు. కేసులో ఎవరిది తప్పు, ఎవరిది ఒప్పు అనే విషయాన్ని విచారణ అధికారులు నిష్పాక్షికంగా తేలుస్తారని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. విచారణకు సహకరించకుండా తప్పించుకు తిరగడం భావ్యం కాదని, తక్షణమే భగీరథ్‌ను పోలీస్ స్టేషన్‌లో అప్పగించాలని ఆయన సూచించారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని, ఈ విషయంలో రాజకీయాలకు తావులేదని సీఎం స్పష్టం చేశారు.



# బండి సంజయ్‌పై దుష్ప్రచారం ఆపండి

### సిటీ సివిల్ కోర్టు కీలక ఉత్తర్వులు

### ఆయన ప్రతిష్టను దెబ్బతీసే పోస్టులు, వీడియోలను తక్షణమే తొలగించాలి

### ఈనెల 26లోగా చర్యలు తీసుకోకుంటే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిక

**హైదరాబాద్, మే 16:** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకుని సాగుతున్న దుష్ప్రచారంపై హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు కీలక మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. బండి భగీరథ్ పోక్సో కేసును సాకుగా చూపుతూ ఆయన ప్రతిష్టకు భంగం కలిగించేలా సామాజిక మాధ్యమాలు, ఇతర వేదికల్లో చేస్తున్న ప్రచారాన్ని తక్షణమే నిలిపివేయాలని కోర్టు ఆదేశించింది. కోర్టు ఉత్తర్వుల ప్రకారం.. బండి సంజయ్‌ను టార్గెట్ చేస్తూ





ఇప్పటివరకు సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వీడియో క్లిప్పింగులు, డిజిటల్ కంటెంట్, పత్రికా కటింగులు, వాల్ పోస్టర్లను తక్షణం తొలగించాలని స్పష్టం చేసింది. ఈ నెల 26వ తేదీలోగా సదరు కంటెంట్‌ను తొలగించని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించింది. ఇకపై ఆయన వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీసేలా ఎలాంటి అసత్య ప్రచారాలు చేసినా కఠిన చర్యలు తప్పవని న్యాయస్థానం స్పష్టం చేసింది. బండి సంజయ్ తరఫు న్యాయవాదులు కోర్టులో వాదనలు వినిపిస్తూ.. రాజకీయ ప్రత్యర్థులు ఉద్దేశపూర్వకంగా ఆయనను అప్రతిష్టపాలు చేసేందుకు సోషల్ మీడియాను వేదికగా చేసుకున్నారని ఫిర్యాదు చేశారు. తప్పుడు వీడియోలు, వార్తలను వ్యాప్తి చేస్తూ ఆయన సామాజిక, రాజకీయ ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ వాదనలతో ఏకీభవించిన న్యాయస్థానం.. ఇలాంటి చర్యలు న్యాయవ్యవస్థ దృష్టిలో తీవ్రమైనవని అభిప్రాయపడుతూ పిటిషనర్ అనుకూలంగా ఉత్తర్వులు ఇచ్చింది. భగీరథ్‌పై కేసు నమోదైన నాటి నుంచి బండి సంజయ్ కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలంటూ ప్రతిపక్ష పార్టీలు పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నాయి. ఈ క్రమంలో కోర్టు ఇచ్చిన తాజా ఆదేశాలు రాజకీయ నాయకులపై వ్యక్తిగత దూషణలకు దిగేవారికి ఒక బలమైన సందేశాన్ని పంపినట్లయింది.

# న్యాయం కోసమే మా పోరాటం

- కన్నీటి పర్యంతమైన బండి భగీరథ బాధిత బాలిక తల్లి
- కుమార్తె భద్రత, గౌరవంపై ఆందోళన..
- నిందితుడిని కఠినంగా శిక్షించాలని సుదీర్ఘ లేఖ

హైదరాబాద్, మే 16: కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసులో బాధితురాలి తల్లి శనివారం ఒక సుదీర్ఘ లేఖను విడుదల చేశారు. తాము ఏ రకమైన ప్రచారం కోసమో లేదా రాజకీయ లబ్ధి కోసమో ఈ పోరాటం చేయడం లేదని, కేవలం తమ బిడ్డకు జరిగిన అన్యాయంపై చట్టబద్ధమైన పోరాటం చేస్తున్నామని ఆమె స్పష్టం చేశారు. మైనర్ బాలిక గుర్తింపును రహస్యంగా ఉంచుతూనే, జరిగిన దారుణాలను ఆమె ఆ లేఖలో వివరించారు. 2025లో తన కుమార్తెకు భగీరథ్‌తో పరిచయం ఏర్పడిందని, అది కాస్తా వేధింపులకు దారితీసిందని బాధితురాలి తల్లి ఆరోపించారు. 2025 డిసెంబర్ 31వ తేదీ రాత్రి మొయినాబాద్‌లో జరిగిన ఒక వేడుకలో తన కుమార్తెను మద్యం సేవించమని బలవంతం చేశాడని, ఆమె స్పృహలో లేని సమయంలో అనుచితంగా


Press Release

1. This statement is being issued by a helpless mother whose minor daughter is the victim in FIR No. 684/2026 registered under the Protection of Children from Sexual Offences Act, 2012. Even while carrying unbearable emotional pain, I am consciously withholding the identity of my child in obedience to the law of this country, the provisions of the POCSO Act, and the directions of the Hon'ble Supreme Court of India. My daughter deserves protection, dignity, and a future free from public humiliation.

2. We are an ordinary middle-class family. We are not politically powerful people. We are not influential people. We are parents who raised our daughter with dreams, values, education, and hope. Never in our worst nightmares did we imagine that one day we would have to stand before society begging institutions to protect our child and hear our cries for justice. This statement is not issued out of revenge or publicity. It is issued because silence has become more painful than speaking.

3. My daughter informed us that she came into contact with Mr. Bandi Bageerath during the year 2025. What began as normal interaction slowly turned into emotional dependence through constant communication, emotional assurances, repeated persuasion, and sustained personal contact. As parents, it shatters us to say this publicly, but our daughter alleges that she was emotionally manipulated, psychologically controlled, discouraged from focusing on her studies and future, and repeatedly pressured for physical involvement despite her discomfort and resistance on several occasions.

4. As a mother, no words can fully describe the pain of hearing my daughter narrate incidents that allegedly occurred at different locations including apartments, private premises, and particularly during the night of 31st December 2025 and early hours of 1st January 2026 at Moinabad. My daughter disclosed that she was allegedly pressured to consume alcohol despite resistance and later subjected to inappropriate physical conduct and coercive behaviour when she was in a vulnerable condition. Every time she recalled these incidents, we saw fear, shame, and emotional collapse in her eyes. These allegations are now under investigation and we trust the law to uncover the truth.

Page 1 of 5

ప్రవర్తించాడని పేర్కొన్నారు. ఈ ఘటన తర్వాత తన కుమార్తె తీవ్ర మానసిక వేదనకు గురైందని, అప్పటి నుంచి భగీరథ్ వాట్సాప్ చాటింగ్‌లు, ఫోన్ కాల్స్ ద్వారా తీవ్ర ఒత్తిడికి గురిచేశాడని ఆరోపించారు. తమ వద్ద ఇందుకు సంబంధించిన డిజిటల్ ఆధారాలు ఉన్నాయని వెల్లడించారు. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్ నెలల్లో తాము చట్టపరంగా ముందుకెళ్లాలని ప్రయత్నించినప్పుడు, కేసు పెట్టవద్దంటూ పరోక్షంగా రాజీ ప్రయత్నాలు మరియు ఒత్తిళ్లు వచ్చాయని బాధితురాలి తల్లి ఆవేదన వ్యక్తం చేశారు. ఏప్రిల్ 22న బీజేపీకి చెందిన ఒక వ్యక్తి తమ ఇంటికి వచ్చాడని, ఆ తర్వాతి రోజు తాము కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని కలిసినప్పుడు తమకు భరోసా ఇవ్వాల్సింది పోయి భయపెట్టారని ఆమె ఆరోపించారు. చివరికి తమపైనే ఎదురు కేసులు పెట్టి బ్లాక్‌మెయిల్ చేసే ప్రయత్నం జరిగిందని వాపోయారు. పోలీసులను ఆశ్రయించినప్పుడు కూడా మైనర్ బాలిక కేసు అయినప్పటికీ గంటల తరబడి నిరీక్షించాల్సి వచ్చిందని, చివరకు జీరో ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ దర్యాప్తుపై తమకు నమ్మకం ఉందని, అయితే నిందితుడు ఇప్పటికీ స్వేచ్ఛగా తిరగడంపై ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. తన కుమార్తె వయస్సును తక్కువ చేసి చూపేలా రికార్డులను సవరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, వాటన్నింటినీ అరికట్టి న్యాయం చేయాలని కోరారు. సోషల్ మీడియా, మెయిన్ స్ట్రీమ్ మీడియా తమ వ్యక్తిగత సమాచారాన్ని, కుమార్తె గుర్తింపును బయట పెట్టవద్దని ఆమె వేడుకున్నారు. దీనివల్ల బాధితురాలు మరింత మానసిక కుంగుబాటుకు గురయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగం, న్యాయవ్యవస్థపై తమకు పూర్తి విశ్వాసం ఉందని, చివరికి నిజమే గెలుస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

# గూడులేని ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి


గూడులేని ప్రతి అర్హ పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వని విధంగా ఒక్కో ఇంటికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తూ తెలంగాణ ప్రభుత్వం పేదల గృహనిర్మాణంలో దేశానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. తొలి విడతలో 3 లక్షలకు పైగా ఇండ్లను మంజూరు చేశామని, అందులో 2.90 లక్షల ఇండ్లకు గ్రౌండింగ్ పూర్తి కాగా ఇప్పటికే సుమారు 50 వేల గృహప్రవేశాలు జరిగాయని తెలిపారు. మరో రెండు లక్షలకు పైగా ఇండ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని, రెండు నెలల్లో పూర్తి అవుతాయని చెప్పారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్లు మంజూరు చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఐటీడీఏ ప్రాంతాల నియోజకవర్గాలకు అదనపు ఇండ్లు కేటాయించినట్లు తెలిపారు. రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కార్యక్రమాన్ని జూన్ 2న ఆదిలాబాద్ జిల్లాలో ప్రారంభిస్తామని పేర్కొన్నారు.



ఇది ఇక్కడితో ఆగిపోదని, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇల్లు అందే వరకు మూడో, నాలుగో విడతలుగా కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఇందిరమ్మ పథకం కింద రూ.20 వేల వరకు సాయం పొందిన వారికి కూడా మళ్లీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. పైలట్ గ్రామాల్లో 600 చదరపు అడుగులకు పైగా నిర్మించిన ఇండ్ల బిల్లులను వెంటనే క్లియర్ చేయాలని అధికారులను ఆదేశించారు. పేదలు నివసిస్తున్న గుడిసెల స్థానంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే సమయంలో ఫారెస్ట్ అధికారులు లేదా సింగరేణి యాజమాన్యం అడ్డంకులు కల్పించవద్దని మంత్రి సూచించారు. ఇండ్ల నిర్మాణానికి అవసరమైన మట్టిని చెరువులు, కుంటల నుంచి తరలించడంపై రెవెన్యూ, పోలీసు శాఖలు ఇబ్బందులు కలిగించకూడదన్నారు. ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో ఎక్కువ అటవీ భూములు ఉండటంతో రెవెన్యూ-ఫారెస్ట్ శాఖల మధ్య సరిహద్దు వివాదాలు అధికంగా ఉన్నాయని పేర్కొన్న మంత్రి, జాయింట్ సర్వే నిర్వహించి శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం కొనుగోలు చేసిన రోవర్స్ సాయంతో భూ సర్వే నిర్వహించి వివాదాలకు ముగింపు పలకాలని సూచించారు. ఈ సమావేశంలో మంత్రులు వాకిటి శ్రీహరి, సీతక్క, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

## సత్తుపల్లిలో చల్లగుళ్ళ నివాసంలో మంత్రి తుమ్మల.

- మంత్రి తుమ్మలకు పలువురు శుభాకాంక్షలు.



**సి కే న్యూస్ ప్రతినిధి** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి 40 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సత్తుపల్లి సీనియర్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు నివాసానికి వచ్చారు ఈ సందర్భంగా నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు తుమ్మల అభిమానులు నియోజకవర్గానికి చెందిన సీనియర్ నాయకులు తో పాటు ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన తుమ్మల అభిమానులు వ్యవసాయ శాఖ అధికారులు పలువురు తుమ్మల ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా పలువురు భవిష్యత్తులో కూడా మీ సేవ ఈ జిల్లాకే అవసరమని నిండు నూరేళ్లు ఆయుష్యరాగ్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నామని మంత్రి తుమ్మలకు తెలిపారు 40 సంవత్సరాల రాజకీయాల్లో ప్రజల మన్నలను పొందటం గొప్ప విషయమని వారు తెలిపారు మంత్రిగా ఉన్న సమయంలో సత్తుపల్లి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులు వాటి జ్ఞాపకాలను నాయకులు తో కలిసి మంత్రి తుమ్మల గుర్తు చేసుకున్నారు

## లారీల కొరత తీరుస్తున్న ప్రభుత్వ అధికారులు,



**మే 15 (సీ కే న్యూస్) చేగుంట,** లారీల వేట లో ట్రాన్స్ పోర్ట్ రెవిన్యూ, పోలీసు సిబ్బంది... ఊపు అందుకున్న వడ్ల కొనుగోలు.

రైతుల సమస్యల పరిష్కారానికి అధికారుల ప్రత్యేక చర్యలు

రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్యాడి ప్రోక్యూమెంట్ సెంటర్ (పిపీసిఎస్) వద్ద నెలకొన్న లారీల కొరత సమస్యను పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి అంతరాయం కలగకుండా ఉండేందుకు శుక్రవారం నాడు ఎంవిఐ శ్రీనివాస్, చేగుంట తహసీల్దార్ శివప్రసాద్, రెవెన్యూ సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది సంయుక్తంగా రోడ్లపైకి వచ్చి చర్యలు చేపట్టారు.

ఇతర ప్రాంతాలకు వెళ్తున్న లారీలను ఆపి వాటిని ప్యాడి ప్రోక్యూమెంట్ సెంటర్ కు మళ్లించడం జరిగింది, తద్వారా ధాన్యం రవాణా ప్రక్రియను వేగవంతం చేస్తున్నారు. అధికారులు సమన్వయంతో పనిచేయడంతో వడ్ల కొనుగోలు ప్రక్రియ ఊపు అందుకుంది దీంతో రైతులకు ఊరట చెందారు, ఈ ప్రభుత్వ రెవెన్యూ అధికారులు పోలీసు అధికారులు పాల్గొన్నారు,

## చెక్పోస్టుల వద్ద సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ రోహిత్ రాజు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,మే 15,**జూలూరుపాడులో రాబోయే బక్రీద్ పండుగ నేపథ్యంలో పశువుల అక్రమ రవాణాను అరికట్టడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జూలూరుపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన అంతర్ జిల్లా చెక్పోస్టును తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా చెక్పోస్టు వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. పండుగ సమయంలో పశువుల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచాలని, ఇతర ప్రాంతాల సరిహద్దుల నుంచి వచ్చే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించిన ఎస్పీ, అక్రమ రవాణా లేదా ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 100కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఎవరూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోరాదని హెచ్చరించారు.

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, పోలీసు సిబ్బంది చెక్పోస్ట్ తనిఖీల్లో పాల్గొన్నారు.

## బడిబాటలో పాల్గొన్న ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులు మంజూరు చేయాలి : తపస్



**మే 15 (సీ కే న్యూస్) చేగుంట :** చేగుంట మండలంలోని తపస్ కార్యాలయంలో తపస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్లా లక్ష్మణ్ విలేకరులతో మాట్లాడుతూ గతంలో ఎప్పుడు లేని విధంగా ప్రభుత్వం మే నెలలో బడిబాట నిర్వహిస్తుంది అని, వేసవి సెలవులలో బడిబాటలో పాల్గొన్న ఉపాధ్యాయులందరికీ సంపాదిత సెలవులు ( జూాం) మంజూరు చేయాలని వారు ప్రభుత్వానికి కోరారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా నాయకులు సురేందర్, సంతోష్, యాదగిరి, తపస్ మండల అధ్యక్షులు రావుల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు

# బండి సంజయ్ ని మంత్రి వర్గం నుండి బర్తరఫ్ చేయాలి.......!

- బండి భగీరథ ని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి.
- సిపిఐఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి.
- సిపిఐఎం ఆధ్వర్యంలో ప్లే కార్డులతో నిరసన.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 15,**మైనర్ బాలికపై జరిగిన హత్యాచారం కేసు నిష్పక్షపాతంగా విచారణ జరగాలంటే కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి పదవి నుండి బండి సంజయ్ ని బర్తరఫ్ చేయాలి. మైనర్ బాలికపై అత్యాచారం చేసి స్వేచ్ఛగా తిరుగుతున్న బండి భగీరథుని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని సిపిఐ ఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి డిమాండ్ చేశారు. బండి భగీరథ విషయంలో తెలంగాణ పోలీస్ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ సిపిఐ ఎం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో ప్లే కార్డులతో నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఐ ఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు డి సీతాలక్ష్మి అధ్యక్షతన జరిగిన సభలో గడ్డం స్వామి మాట్లాడారు. కేంద్ర హోం సహాయ మంత్రి కుమారుడు తన కుమార్తెను సంవత్సరకాలంగా అత్యాచారం చేస్తున్నాడని ఓ తల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన నేటి వరకు పోలీసులు సరైన స్థాయిలో స్పందించడం లేదని అన్నారు. మైనర్ బాలికపై అత్యాచారం చేయటం తీవ్రమైన నేరమైనప్పటికీ బండి సంజయ్ కుమారుడికి నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి అధికారం చేపట్టిన నాటినుండి ఆడపిల్లలపై చిన్నారులపై దేశవ్యాప్తంగా ప్రతిరోజు ఎక్కడో ఒక చోట అత్యాచారాలు హత్యలు జరుగుతున్నాయని అన్నారు. ఇప్పుడు స్వయానా కేంద్ర సహాయ హోం మంత్రి కొడుకే మైనర్ బాలికపై అత్యాచారం చేశారని అన్నారు. ఈ కేసును పక్కదోవ పట్టించేందుకు బండి సంజయ్ తనకున్న పలుకుబడిని ఉపయోగిస్తున్నారని అన్నారు. ఇప్పటికే మీడియాను వ్యవస్థలను మేనేజ్ చేసిన బండి సంజయ్ న్యాయమూర్తులను సైతం కొనుగోలు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయని అన్నారు. మైనర్ బాలికప్ అత్యాచార ఘటన నిష్పక్షపాతంగా విచారణ జరగాలంటే సంజయ్ ఆ పదవిలో ఉంటే అది సాధ్యం కాదని గడ్డం స్వామి స్పష్టం చేశారు. మోడీకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే బండి సంజయ్ని వెంటనే మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని బండి సంజయ్ పాత్రపై కూడా విచారణ జరిపేలా ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పాలకులు బిజెపితో ఉన్న చీకటి ఒప్పందం ఈ కేసుతో మరోసారి బట్టబయలైందని గడ్డం స్వామి అన్నారు. మైనర్ బాలికపై అత్యాచారం జరిగిన తెలంగాణ మహిళా మంత్రులు స్పందించకపోవడం దుర్మార్గమని అన్నారు. బండి సంజయ్ కి ఒక న్యాయం సామాన్యుడికి ఒక న్యాయం తెలంగాణలో సాగుతుందని గడ్డం స్వామి ఆవేదన వ్యక్తం చేశారు. మైనర్ బాలిక అత్యాచార ఘటనపై సిపిఐ ఎం తోపాటు అనుబంధ ప్రజా సంఘాలు ఇప్పటికే దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాయని వెంటనే బండి భగీరథుని అరెస్టు చేయకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ ఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు సంతోష్ కుమార్ పట్టణ కమిటీ సభ్యులు నాదెండ్ల లీలావతి నకిరేకంటి నాగరాజు ధనకొండ రాఘవయ్య కుంజా శ్రీనివాస్ అజయ్ కుమార్ ఫిరోజ్ సీనియర్ నాయకులు ఎం వి ఎస్ నారాయణ డివైఎఫ్ఐ కార్యదర్శి సతీష్ బాబు ఎస్ఎఫ్ఐ కార్యదర్శి రవీందర్ సీనియర్ నాయకులు జె ఎల్ పి దాస్ కొర్సా రవి తదితరులు పాల్గొన్నారు

## నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి.

- ఆహార భద్రత అధికారి శరత్.
- భద్రాచలంలోని హోటళ్లు, బిర్యానీ పాయింట్లపై ఆకస్మిక తనిఖీలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మే 15,**భద్రాచలంలో అందిన ఫిర్యాదు మేరకు పలు హోటళ్లు, బిర్యానీ పాయింట్లలో ఆహార భద్రత శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు ఆహార భద్రత అధికారి శరత్ తెలిపారు. ఈ తనిఖీలలో ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, వంటశాలల నిర్వహణ, నిల్వ విధానాలు, లైసెన్సుల అంశాలను పరిశీలించినట్లు తెలిపారు .తనిఖీల సందర్భంగా కొన్ని హోటళ్లు, ఆహార విక్రయ కేంద్రాలు సరైన లైసెన్సులు లేకుండా నిర్వహిస్తున్నట్లు గుర్తించిన అధికారులు, సంబంధిత యాజమాన్యాలకు ఒక వారం గడువులోగా లైసెన్సులు పొందాలని సూచించారు. అలాగే హోటల్ ప్రాంగణాలు, వంటశాలలు పరిశుభ్రంగా ఉంచుతూ ఆహార భద్రత ప్రమాణాలను పాటించాలని ఆదేశించారు.

పరిశుభ్రత లోపాలు గుర్తించిన హోటళ్లకు ఒక వారం గడువు ఇచ్చినట్లు, అనంతరం మళ్లీ తనిఖీలు నిర్వహించి పరిస్థితులను సమీక్షిస్తామని ఆహార భద్రత అధికారి శరత్ తెలిపారు. నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ తనిఖీలలో భాగంగా అధికారులు 3 యాక్ట్ నమూనాలు, 9 సర్వైలెన్స్ నమూనాలు సేకరించి ప్రయోగశాలకు విశ్లేషణ నిమిత్తం పంపించినట్లు తెలిపారు. నివేదికలు వచ్చిన అనంతరం తదుపరి చర్యలు చేపడతామని అన్నారు .

ప్రజలకు నాణ్యమైన, సురక్షిత ఆహారం అందించడమే లక్ష్యంగా ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఆహార భద్రత అధికారి శరత్ తెలిపారు.

## మధ్య తరగతి ప్రజల నడ్డి విరిచిన బీజెపి ప్రభుత్వం

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



**సి కే న్యూస్ ప్రతినిధి** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జరిగిన సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం డీసెల్,, పెట్రోల్ ధరలు పెంచి మధ్య తరగతి ప్రజల నడ్డి విరిచిందని,ప్రజలకు నిత్యావసర వస్తువుగా మారిన డీసెల్, పెట్రోల్ ధరల పెంపుపై మండిపడ్డ నూతి. అదే విధంగా నీట్ ప్రశ్నా పత్రాలు లీకేజీ మోదీ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ విమర్శించారు.ప్రశ్నా పత్రాల లీకేజీ కారణంగా పరీక్ష రద్దు కావడంతో యువత భవితవ్యం పై ప్రభావం పడుతున్నదని,26 లక్షల విద్యార్థుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందని, ఎంతో మంది విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నో కష్టనష్టాల కోర్చి పిల్లలను చదివించారని, వారి ఆశలు నిరాశల చేసి దేశ విద్యార్థుల భవితవ్యం అంధకారంగా మార్చారని భవిష్యత్ లో తగినమూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు స్తంభించడంపై బీఆర్ఎస్ శ్రేణుల ఆగ్రహం పాదయాత్రకు సన్నాహాలు



**సీ కే న్యూస్ వనపర్తి జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**వనపర్తి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులను పరుగులు పెట్టించేందుకు బీఆర్ఎస్ శ్రేణులు కదం తొక్కనున్నాయి. వనపర్తిలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ నివాసంలో జరిగిన జిల్లా నాయకుల సమావేశంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

"మన పాలమూరు బిడ్డను సీఎం చేస్తే ప్రాజెక్టు పూర్తవుతుందని 12 సీట్లు ఇచ్చాం. 70 సార్లు ఢిల్లీ చుట్టొచ్చినా మన ప్రాజెక్టు ఊసే ఎత్తలేదు. కేసీఆర్ గారి హయాంలో 5 రిజర్వాయర్లు, 4 పంప్ హౌస్‌లు నిర్మించి సాగునీళ్లిచ్చాం. ఇప్పుడు 30 నెలలుగా పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది" అని నిరంజన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

కేసీఆర్ హయాంలో యాసంగిలోనే 65 లక్షల ఎకరాలకు సాగునీరు అందించి 3 కోట్ల టన్నుల వడ్ల దిగుబడితో తెలంగాణ ధాన్యాగారంగా మారిందని ఆయన గుర్తుచేశారు.

త్వరలోనే పాలమూరు గడ్డపై నుంచి పాదయాత్ర ప్రారంభిస్తామని, రూట్ మ్యాప్, ముహూర్తం కోసం కేసీఆర్ అపాయింట్మెంట్ కోరుతామని నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, లక్ష్మా రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, నందిమల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు

## చిన్నారుల మరణాలపై చిల్ట్ డెత్ రివ్యూ కార్యక్రమం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మే 15,**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా తుకారాం రాథోడ్ ఆదేశాల మేరకు, జిల్లా చైల్డ్ హెల్త్ అండ్ ఇమ్యూనిజేషన్ అధికారి డా ప్రతాప్ సమక్షంలో ఈ రోజు జిల్లా డి యం ఎచ్ ఓ కార్యాలయంలో ఏప్రిల్ నెలకు సంబంధించిన చిన్నారుల మరణాలపై చిల్ట్ డెత్ రివ్యూ కార్యక్రమం నిర్వహించబడింది. సమావేశంలో చిన్నారుల మరణాలకు సంబంధించిన వివరాలను సమగ్రంగా పరిశీలించి, మరణాలకు దారితీసిన కారణాలపై విచారణ చేపట్టారు. భవిష్యత్తులో ఇలాంటి మరణాలను నివారించేందుకు అవసరమైన చర్యలపై వైద్య అధికారులకు సూచనలు అందజేయబడినవి.

అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ మాతృ శిశు మరణాలను నివారించేందుకు ఆరోగ్య సిబ్బంది అందరూ సమిష్టిగా పనిచేయాలని సూచించారు. అలాగే గర్భిణీలు బాలింతలకు ప్రసవం అనంతరం పిల్లలు రెండు సంవత్సరాలు వయస్సు వచ్చే వరకు నిరంతర ఆరోగ్య విద్య, పోషకాహార సూచనలు వైద్య సేవలపై అవగాహన కల్పించాలని వివరించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు, సి హెచ్ ఓ నాగభూషణం ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.


## ఈతకు వెళ్లిన యువకులు, ప్రమాదవశాత్తు మృతి





**మే 15 (సీ కే న్యూస్) చేగుంట/** మాసాపేట మండల పట్టణ విషాదం చోటుచేసుకుంది వివరాల ప్రకారం, మాసాయిపేట గ్రామానికి చెందిన నాగోల్ల భాను (16 ) జాల నందకిషోర్ ( 17) శుక్రవారం నాడు ఉదయం 9 గంటల కు రామంతాపూర్ గ్రామ శివారులోని క్వారీలో గల నీటిలో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మరణించారు, ఈ విషయములో నాగోల్లా స్వామి తండ్రి బాలయ్య పిర్యాదు మేరకు చేగుంట ఎస్ ఐ, చైతన్య కుమార్ రెడ్డి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# విద్యానగర్ లో అగని బహుళ అంతస్తుల అక్రమ నిర్మాణాలు

- నోటీసులు అందుకున్న ఆగని అక్రమ నిర్మాణాలు
- 2018 పంచాయతీ రాజ్ చట్ట ప్రకారం చర్యలు తీసుకునేది ఎవరు ?
- గిరిజన చట్టాలను లెక్కచేయకుండా అక్రమ నిర్మాణాలు
- ఆక్రమ నిర్మాణాలకు పార్కింగ్ ప్లేసులు వుండవు రోడ్లమీదనే వాహనాలు







**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మే 15,**చుంచుపల్లి మండలం విద్యానగర్ గ్రామ పంచయతీ పరిధిలో అనేక బహుళ అంతస్తుల అక్రమ నిర్మాణాలు జోరందుకున్నాయి. గతంలో అనేక అక్రమ నిర్మాణాలపై దినపత్రిక లో ఎన్నో కథనాలు ప్రచురించాయి . అక్రమ నిర్మాణాలను నిలుపుదల చేయాలంటూ పలుమార్లు విద్యానగర్ సెక్రటరీ నుండి నోటీసులు అందుకున్న అక్రమ నిర్మాణదారులు. నోటీసులు అందుకుంటాం కానీ అక్రమ నిర్మాణాలు ఆపమన్నట్టుగా నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి..అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలు చేస్తున్న వారికి 2018 పంచాయతీ రాజ్ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటే బాగుంటుంది. నోటీసులు జారీ చేసే క్రమంలో 2018 పంచాయతీ రాజ్ చట్ట ప్రకారం నిర్మాణాలు నిలుపుదల చేయకపోతే కఠిన చర్యలు అంటున్నారు తప్ప తీసుకోవడం లేదు. వారు ఎలాగూ చర్యలు తీసుకోలేరు మా పని మేము చేసుకుంటామంటూ అక్రమ నిర్మాణదారులు బరితెగించి నిర్మాణాలు చేస్తున్నారు 1/70 యాక్టులో నిర్మాణాలు చేపట్టవచ్చా చేపడితే గిరిజన చట్టాలు వారికి వర్తిస్తాయా లేక పంచాయతీ అధికారులు సిబ్బంది గిరిజన చట్టాలను తుంగలో తొక్కుత్నరీ అక్రమ నిర్మాణాలకు అండగా నిలుస్తున్నారా? ఇవన్నీ తెలిసిన అధికారులు మౌనంగా ఉండడం వెనుక ఆంతర్యం ఏమిటా అని బహువటంగానే చర్చించుకుంటున్న ప్రజలు . ప్రజా ప్రతినిధులు ఉన్నా లేనట్టుగానే ఉన్నది. మరి వారైనా ఇటువంటి అక్రమ నిర్మాణాలను నిలుపుదల చేస్తారా లేదా అన్నది చూడాల్సిందే ఏది ఏమైనా విద్యానగర్ గ్రామపంచాయతీ పరిధిలో అనేక అక్రమ నిర్మాణాలు జి ప్లస్ త్రీ నిర్మాణాలు సైతం నిర్మిస్తున్న నిమ్మకు నీరెత్తినట్టు అధికారులు వ్యవహరిస్తున్నారు అనడంలో ఎటువంటి సందేహమే లేదు.. ఇలా అక్రమ నిర్మాణాలు జి ప్లస్ త్రీ నిర్మాణాలు నిర్మిస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదు కనీసం పార్కింగ్ సౌకర్యం కూడా లేకుండా నిర్మాణాలు చేస్తుండడం నిర్మాణాలు పూర్తయిన తర్వాత పార్కింగ్ ప్లేస్ ఉండక రోడ్లు మీదనే వాహనాలు నిలపాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది దీనితో అనేక ఆక్సిడెంట్లు జరుగుతున్నాయి ఎన్ని రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు చేసినప్పటికీ అనుమతులు లేని వ్యాపార సముదాయాల వద్ద పార్కింగ్ ప్లేస్ లేక రోడ్లమీదనే వాహనాలు నిలుపుదల చేయాల్సిన పరిస్థితి ఉంటుంది. అనార్ధాలు జరగకుండా ఉండాలంటే ముందుగానే ఇటువంటి అనుమతులు లేని అక్రమ నిర్మాణాలకు అవకాశం ఇవ్వకుండా ముందస్తుగా చర్యలు తీసుకుంటే బాగుంటుంది. ఆకులు కాలాక చేతులు పట్టుకుంటే ఏం లాభం అన్నట్టుగా పార్కింగ్ స్థలాలు లేకుండా అక్రమంగా నిర్మిస్తున్న బహుళ అంతస్తులు నిర్మించకుండా ముందస్తుగానే కఠిన చర్యలు అధికారులు తీసుకుంటే ఈటువంటి ప్రమాదాలను నివారించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి కావున అధికారులు స్పందించి అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాలను జి ప్లస్ త్రీ నిర్మాణాలను సైతం నిలుపుదల చేసి వారికి అండగా నిలిచే వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు.

## వనమా రాఘవేందర్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ధర్నా...

- ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన.వనమా రాఘవేందర్...
- అధికారులతో రైస్ మిల్లర్లు దళారులు కుమ్మక్కు. వనమా రాఘవేందర్...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,మే 15,**కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి మండలం పెనుగడప వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్ కొత్తగూడెం నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు. పెనుగడప వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన అనంతరం రైతులతో మాట్లాడిన వనమా రాఘవేందర్ వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు అనంతరం వరి ధాన్యాన్ని పరిశీలించారు. అనంతరం అక్కడున్నటువంటి ప్రభుత్వ అధికారినితో మాట్లాడగా మాపై అధికారులతో మాట్లాడవలసిందిగా అధికారిని, కోరగా అందుబాటులో అధికారులు లేని పక్షంలో ఫోన్ కాల్ ద్వారా మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు సరిత గతిన చేయాలని కోరారు, అనంతరం కార్యక్రమాన్ని, ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతులను చిన్న చూపు చూస్తుందని రైతుల పట్ల నిర్లక్ష్యం వాయిస్తుందని అదేవిధంగా రైతులకు యూరియా పంపిణీ విషయంలో ప్రభుత్వం ఫెయిల్ అయిపోయిందని కరెంటు 24 గంటలు ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెడుతూ ఇవ్వాలా వరి ధాన్యం కొనుగోలు విషయంలో కూడా అదే విధంగా ప్రవర్తిస్తూ కోతలు పెట్టి అప్పటికి దాన్యం కొనుగోలు చేస్తామని నెల రోజులుగా చెబుతూ ఇప్పటివరకు ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని అకాల వర్షం పడితే రైతుల దుస్థితి ఏంటని ఆయన ప్రశ్నించారు, గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో 24 గంటలు కరెంటు ఇచ్చి టైం కు యూరియా అందించి కొనుగోలు కేంద్రాలు సకాలంలో ఏర్పాటుచేసి రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు చేసిన ఘనత కెసిఆర్ కెసిఆర్ ది అని గుర్తు చేశారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే వరి ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు,లేనియెడల రైతుల పక్షాన మా బి ఆర్ ఎస్ పార్టీ పోరాడుతుందని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతామాలక్ష్మి, మాజీ ఎంపీపీ బాదావత్ శాంతి, బి ఆర్ ఎస్ (38) వ డివిజన్ కార్పొరేటర్ బత్తుల మధుచంద్, హమీద్, నరేందర్, చింతలపూడి జగన్, పెద్దమల్ల నరేందర్, ఉర్దూగా మాజీ చైర్మన్ అన్వర్ పాషా, రుక్మందర్ బండారి, వేముల ప్రసాద్, అమ్ముల వేణు, మాజీ సర్పంచ్ మోతి, శివ, శ్రీకాంత్, బత్తుల శీను, కన్ని, హైమద్, బొందుగుల శ్రీధర్, సురేందర్, పావులూరు చంద్రయ్య, ముత్యాల ప్రవీణ్, పిల్లి కుమార్, బట్టు మంజుల, పాషా, కాజా, లచ్చిరాం, మనోజ్, వినోద్,భూపతి శ్రీను, సయ్యద్ జానీ, కాళీ, కాపు శ్రీకాంత్, ఇర్ఫాన్, యూనిరి రాజేష్,ముదిగుల శివ, నూతన్, జగడం కిరణ్, జూపెల్లి దుర్గాప్రసాద్, వాసు మల్ల గౌతం, ఎస్ కే అహ్మద్ ఎస్కే అహ్మద్, అప్సర్ జహ 1వ వార్డు మెంబర్, తగరం శీను, విడగొట్టి మహేష్, వినగంటి శ్రీను, బషీర్ భాష, యాకూబ్ గోరి, పావురాల పుల్లయ్య, కట్టా వెంకన్న, పోతురాజు సతీష్, కట్టా మహేష్, పోతురాజు శీను, కట్ట నాగమణి, పి రమణ, కట్టా ప్రవీణ్, కట్ట భార్గవ్, వడ్డే మనోజ్, యూసఫ్ ఖాన్, ఈ రాంబాబు, తగరం రాంబాబు, ఉరుపెట్టి పుల్లయ్య, మంగళగిరి రామకృష్ణ, పింగళి శ్రీను, తదితరులు పాల్గొన్నారు

## గ్రామాన్ని కంటి కి రెప్పలా కాపాడుకుంటున్న సర్పంచ్ ఆవుల నరసింహారావు..



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని. మే 15 మండల పరిధిలోని బస్వాపురం గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు మొక్కజొన్న చేనుకు నిప్పు అంటించడం జరిగినది. తక్షణమే స్పందించిన గ్రామ సర్పంచ్ ఆవుల నరసింహారావు తానే స్వయంగా రంగంలోకి దిగి గ్రామపంచాయతీ ట్రాక్టర్ తో మంటలు అదుపు చేసేందుకు చర్యలు చేపట్టారు. తనంతరం గ్రామానికి ప్రమాదం జరిగే అవకాశం ఉందని తెలుసుకొని ఫైర్ ఇంజన్ ని పిలిపించి ఫైర్ సిబ్బందితో మంటలు అదుపు చేయడం జరిగినది, ప్రమాదవశాత్తు 63 కెవి ట్రాన్స్ఫార్మర్ పూర్తిగా మంటల్లో కాలిపోయిన,ది సహాయ కార్యక్రమంలో భాగంగా గ్రామ సెక్రెటరీ రామకృష్ణ పాల్గొన్నారు.

## మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా జంగం గోపాల్ ఏకగ్రీవ ఎన్నిక



**సి కె న్యూస్ ప్రతినిధి వనపర్తి జిల్లా**

పెద్దమందడి మండలం దొడగుంటపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా జంగం గోపాల్ (చెన్నప్ప కుమారుడు), ఉపాధ్యక్షుడిగా బూసని శ్రీకాంత్ (ఆంజనేయులు కుమారుడు), కార్యదర్శిగా కె. కృష్ణయ్య (బాలయ్య కుమారుడు), కోశాధికారిగా నందమోని వెంకటయ్య (కరెన్నలు కుమారుడు) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

జిల్లా సహకార సంఘం ఎన్నికల అధికారి కవిత ఆధ్వర్యంలో శుక్రవారం దొడగుంటపల్లి గ్రామంలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘ భవనంలో ఎన్నికలు నిర్వహించారు.

అనంతరం ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షుడు జంగం గోపాల్‌కు నియామక పత్రాన్ని అందజేశారు.

ఈ కార్యక్రమంలో సహకార సంఘ సభ్యులు నాగన్న, నందమోని తిరుపతయ్య, జంగం పెద్ద నాగరాజు, జంగం చిన్న గోపాల్, ఆంజనేయులు, బి. ఆంజనేయులు, దండు చిన్న రాములు, దండు చెన్నారాయుడు, దండు పెద్ద కురుమన్న, టైలర్ కురుమయ్య, రాజశేఖర్, తోకల సైదులు, బి. శ్రీనివాసులు, బి. సైదులు, డి. కృష్ణ, జంగం నాగరాజు, జేబి రాములు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారులు ప్రజా భవనం ముందు నిరసన



**ప్రభుత్వం సానుకూల స్పందన**

**వారం రోజులు లలో కమిటీ ఏర్పాటు అని హామీ**

**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ రాష్ట్ర అధ్యక్షుడు ఓరుగంటి ఆనంద్ పిలుపుమేరకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ సంఘం ఆధ్వర్యంలో ఉద్యమకారులకు ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలని వివిధ జిల్లాలో ఉన్న ఉద్యమకారులందరూ హైదరాబాద్ ప్రజా భవన్ ముందు నిరసన చేశారు .ప్రభుత్వం అన్ని జిల్లాల్లో తెలంగాణ ఉద్యమకారుల ను అక్రమ అరెస్ట్ లు చేసినా కూడా పెద్ద ఎత్తున ఉద్యమకారులు ప్రజా భవన్ దగ్గరికి వెళ్ళారు .ఈ క్రమంలో నిరసన చేస్తున్న ఉద్యమకారులను పోలీస్ అధికారులు ప్రజాపాలనలో వినతి పత్రాలను స్వీకరిస్తున్న (తీసుకుంటున్న) అధికారి చిన్నారెడ్డి దగ్గరకు తీసుకొని వెళ్లారు . ఆయన సీఎం ముఖ్య కార్యదర్శి అయిన శేషాద్రి కి లెటర్ రాశారు . ఆ లెటర్ ను తీసుకొని ఉద్యమకారుల ప్రతినిధులను వెంటబెట్టుకుని పోలీసులు తమ వాహనంలో సెక్రటేరియట్ కి తీసుకెళ్లి ఆరవంతస్తులో ఉన్న సీఎం ముఖ్య కార్యదర్శి అయిన శేషాద్రి దగ్గరికి తీసుకెళ్లారు . ఆయన ఉద్యమకారులతో మాట్లాడి వారి ఆవేదనను విని ,ముఖ్యమంత్రి ఆదేశానుసారం చర్చలు జరిపారు . ఈ సమస్య ఆల్రెడీ సీఎం రేవంత్ రెడ్డి దృష్టిలో కూడా ఉందని ఒక వారం రోజులలో కమిటీని ఏర్పాటు చేసి నిజమైన ఉద్యమకారులను గుర్తించి వారికి న్యాయం జరిగేలా చేస్తామని హామీ ఇచ్చారని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రిజిస్టర్డ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె వి కృష్ణారావు పేర్కొన్నారు . ఈ సందర్భంగా ఉద్యమకారులు మాట్లాడుతూ జూన్ 2 లోపల స్పష్టమైన ఉద్యమకారుల గుర్తింపు కమిటీని ఏర్పాటు చేసి ఉద్యమకారులను గుర్తించి వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య , బచ్చల పద్మాచారి , కేలోత్ రవిచంద్ర చౌహాన్ , మొతుకురి వెంకటాచారి , గాజుల రవి కుమార్ , ఉపేందర్ , రెడ్డబోయిన వరలక్ష్మి , కామని అనంతలక్ష్మి , నల్లా స్వరూప , ధనలక్ష్మీ , కమలమ్మ , ఆకారపు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు .

## ప్రజా పాలన - ప్రజా గ్రంథాలయ వారోత్సవాలు.







**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 15.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కార్యక్రమంలోని ప్రజావాణి కార్యక్రమంలోని భాగంగా నేడు వలిగొండ శాఖ గ్రంథాలయంలో భాగంగా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విశ్రాంతి బంధారపు లింగస్వామి ఉపాధ్యాయులు సభ అధ్యక్షులుగా ప్రముఖ కవి రెబ్బ మల్లికార్జున్, పద్మ అవార్డు గ్రహీత పారుపల్లి నరసింహ పాల్గొన్నారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ గ్రంథాలయాలు నేటి ఆధునిక దేవాలయాలని, వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియం చేసుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు గ్రంథాలయాని సందర్శించి తమ లక్ష్యాన్ని చేరుకోవచ్చునని తెలిపారు.

శాఖా గ్రంథాలయాన్ని అందరికీ అందుబాటులో తీసుకొని వచ్చి, మౌలిక వసతులు కల్పించి, గ్రంథాలని ఆధునికరించాలని కోరారు.

కార్యక్రమాన్ని గ్రంథాలయ నిర్వాహకులు పిట్టల ఆంజనేయులు ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేశారు .కార్యక్రమానికి ఎమ్మే మధు కిరణ్, మచ్చ సాయి తేజ, ముత్యాల స్వామి, పాఠశాల విద్యార్థులు, పాల్గొన్నారు.

## వనపర్తి ఐవీసీ ఆదేశాల మేరకు అమ్మపల్లి గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభం



**సీకే న్యూస్ ప్రతినిధి, వనపర్తి జిల్లా**

పెద్దమందడి మండలం అమ్మపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని అమ్మపల్లి సర్పంచ్ గౌని మాధవి వెంకటేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. వనపర్తి జిల్లా ఐవీసీ సాయినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం నుంచి కంటి వైద్యులను పంపించి గ్రామ ప్రజలకు పరీక్షలు నిర్వహించారు.


శిబిరంలో కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచిత కంటి ఆపరేషన్ల కోసం వనపర్తి ఏరియా ఆసుపత్రికి పంపించనున్నట్లు తెలిపారు. కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి ఐ డ్రాప్స్, టాబ్లెట్స్ పంపిణీ చేయడంతో పాటు జనరల్ చెకప్‌లు కూడా నిర్వహించి అవసరమైన మందులు అందజేశారు.

ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో మొత్తం 107 మంది పాల్గొనగా, 34 మందిని ఉచిత కంటి ఆపరేషన్ కోసం వనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించనున్నట్లు వైద్యులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రి కంటి వైద్యులు, మీనూ డాక్టర్లు డాక్టర్ సాయి ప్రసాద్, డాక్టర్ ప్రవళిక, హెల్త్ సూపర్వైజర్ రామస్వామి, పెద్దమందడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, మదిగట్ల సబ్ సెంటర్ ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశా వర్కర్లు, అమ్మపల్లి ఉపసర్పంచ్ బాబు నాయక్, మాజీ సర్పంచ్ రమేష్, వార్డు సభ్యులు చంద్రశేఖర్, ఉద్య నాయక్, వరలక్ష్మి, శ్వేత, గ్రామ నాయకులు, యువకులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కీర్తిశేషులు పాశం నరసయ్య దశదిన కర్మకు హాజరైన ప్రముఖులు నాయకులు.

- పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 15.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో ఉన్న పులిగిల్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాశం స్వామి వారి తండ్రిగారు కీర్తిశేషులు పాశం నరసయ్య అనారోగ్యం చేత పరమపదించినారు.
వారి నివాసంలో ఈరోజు దిశదినకర్మ ఘనంగా కుటుంబ సభ్యులు బంధుమిత్రులు కలసి నిర్వహించినారు.
ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మరియు మండల నాయకులు అభిమానులు కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కీర్తిశేషులు పాశం నరసయ్య చిత్రపటానికి పూలమాలవిసి ఘనంగా నివాళులు అర్పించినారు.

# సీఎం సహాయ నిధి చెక్కు అందజేత.

- జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిడి సత్తిరెడ్డి



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మే 15.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని మొగిలిపాక గ్రామంలో సీఎం సహాయనిధి చెక్కు షేక్ గోరిబి భర్త సలీం పాషా, కి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 60,000 (అక్షరాల అరవై వేల రూపాయలు ) చెక్కు అందజేశారు వైద్య చికిత్సలు, ప్రమాదాలు, అత్యవసర పరిస్థితుల్లో సీఎం సహాయ నిధి చెక్కు ద్వారా సహాయం అందిస్తున్నారు. మన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తు, ప్రజలని అన్ని విధాలుగా ఆదుకుంటున్నారు.ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం సేవలు అందిస్తోంది,ప్రజల నమ్మకానికి ప్రతీక కాంగ్రెస్ పార్టీ అని,దేశ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు చిరస్మరణీయం అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పబ్బు ఎల్లయ్య, యాస అంజిరెడ్డి, జక్కుల ముత్యాలు, జడిగె ముత్యాలు, సయ్యద్ అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

# సుజాతనగర్ మండల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మే 15,**రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసే ప్రక్రియ లో భాగంగా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా, రైతులకు నష్టం కలుగకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత శాఖల అధికారులకు ఖచ్చితమైన ఆదేశాలను జారీ చేసింది.ఇందులో భాగంగానే ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా జిల్లాలోని అందరు పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు తమ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తూ ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. శుక్రవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సుజాతనగర్లోని కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి సంబంధిత శాఖల అధికారులతో కలిసి రైతులతో సమావేశమయ్యారు.అక్కడ పాల్గొన్న రైతులు ఎస్పీ గారికి తమ సమస్యల గురించి తెలియజేశారు.అట్టి సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. ముఖ్యంగా గన్నీ బ్యాగులు,కొనుగోలు చేసిన ధాన్యం రవాణాకు సంబంధించి,ధాన్యాన్ని కప్పి ఉంచడానికి ఉపయోగించే తార్పాలిన్ పట్టాలకు సంభందించి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా రైతులకు అండగా నిలబడాలని సూచించారు. ఏమైనా సమస్యలు తలెత్తితే వెంటనే సంబంధిత అధికారులతో పాటు పోలీసు వారికి కూడా సమాచారం అందించాలని కోరారు. అనంతరం అక్కడ ధాన్యం కొనుగోలు విధానాన్ని,ధాన్యాన్ని గ్రేడింగ్ చేసే విధానాన్ని ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులతో కలిసి పరిశీలించారు.
ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి ఆది నారాయణ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,ఎస్సైలు రమాదేవి,రవి మరియు ఇతర శాఖల అధికారులు,సిబ్బందితో పాటు స్థానిక రైతులు పాల్గొన్నారు

# తిరుపతి జిల్లాలో జాతీయ స్థాయి డ్రిప్ బాల్ పోటీలు నిర్వహణ.

**సికే న్యూస్ వలిగొండ మండలం, ప్రతినిధి బాలరాజు మే 15.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి జిల్లాలో ని స్థానిక ఎస్. వి. కే స్టేడియంలో తేదీ. 10-05-2026 నుండి తేదీ. 13-05-2026 వరకు జరిగిన మొదటి. జాతీయస్థాయి జూనియర్ మరియు సీనియర్ బాల - బాలికల డ్రిప్ బాల్ ఫెడరేషన్ కప్ ను సౌత్ జోన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం డ్రిప్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ శ్రీ. ఎం వినోద్ గారు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.
ఈ జాతీయ స్థాయి డ్రిప్ బాల్ పోటీలలో ముఖ్య అతిథిగా డ్రిప్ బాల్ ఫౌండర్. శ్రీ. డాక్టర్ అరవింద చితోడియా గారు, మరియు
సెంట్రల్ స్పోర్ట్స్ మినిస్టర్.
శ్రీ. డెవిన్ ఆర్య గారు, రిబ్బన్ కట్ చేసి క్రీడలను ప్రారంభించారు.
ఈ జాతీయస్థాయి డ్రిప్ బాల్ పోటీలలో సుమారుగా 14 రాష్ట్రాల నుండి సుమారుగా 200. మంది బాల - బాలికల క్రీడాకారులు పాల్గొనడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర బాల - బాలికల జట్లు చక్కటి ప్రతిభ కనబరిచి రెండు జట్లు కూడా సెమీ ఫైనల్ కు చేరుకున్నాయి.
ఈ పోటీలలో బాలురు - జూనియర్ విభాగంలో తెలంగాణ రాష్ట్ర డ్రిప్ బాల్ జట్టు
సెమీ- ఫైనల్లో తెలంగాణ రాష్ట్ర జట్టు ఎ/హా మహారాష్ట్ర జట్టుతో హోరా - హోరీగా పోరాడి ( 1 - 5) గోల్స్ తేడాతో ఉత్తమ ప్రతిభ కనబరిచి, మూడో స్థానశీ రజత పతాకాన్ని కైవసం చేసుకుంది.
అలాగే
బాలికల - జూనియర్ విభాగంలో తెలంగాణ రాష్ట్ర జట్టు ఎ/హా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తలపడి , (0 - 3 ) గోల్స్ తేడాతో బాలికల జట్టు మూడు స్థానం
రజత పతకాన్ని కైవసం చేసుకుంది.
ఈ జాతీయ స్థాయి డ్రిప్ బాల్ పోటీలలో
జూనియర్ బాల -:బాలికల విభాగంలో తెలంగాణ రాష్ట్ర డ్రిప్ బాల్ జట్లు క్రీడాకారులు , మహారాష్ట్ర మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో చివరి వరకు గెలుపు కోసం పోరాడి , మూడవ స్థానం రజత పతాకాన్ని సాధించిన క్రీడాకారులను , తెలంగాణ రాష్ట్ర డ్రిప్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ. ఎం..డి.. రహమత్ గారు , డ్రిప్ బాల్ అసోసియేషన్ అధ్యక్షురాలు ఎం. డి పర్వీన్ బేగం గారు , క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు.
అలాగే తెలంగాణ రాష్ట్ర డ్రిప్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ శ్రీ శ్రీ ఎం డి రహమత్ గారు, మాట్లాడుతూ
క్రీడాకారులు చదువుతోపాటు , క్రీడల్లో పాల్గొని జిల్లాకు రాష్ట్రానికి దేశానికి పేరు తేవాలని కొనియాడారు. క్రీడలు ద్వారా విద్యార్థులు శారీరకంగా మానసికంగా దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్రిప్ బాల్ అసోసియేషన్
ట్రెజరర్ ఎం..డి అక్బర్ గారు, తెలంగాణ రాష్ట్ర డ్రిప్ బాల్ కోచ్ లు . కొర్ర. రామ్ చరణ్ , ఇ. శ్రీరామ్, గౌరీ శంకర్ , కిరణ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.













# వరదలు, అటవీ అగ్నిప్రమాదాల నియంత్రణపై టేబుల్ టాప్ ఎక్సర్సైజ్




మే 18న బూర్గంపాడులో మాక్ ఎక్సర్సైజ్ నిర్వహణ.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,మే 15,**జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ (ఎన్డిఎంఏ) ఆధ్వర్యంలో వరదలు, అటవీ అగ్నిప్రమాదాల నియంత్రణ, విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై శుక్రవారం జిల్లా కలెక్టర్లు, జిల్లా స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా టేబుల్ టాప్ ఎక్సర్సైజ్ నిర్వహించారు.
ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సీఆర్పీఎఫ్ కమాండెంట్ రితికేష్ ఠాగూర్, జిల్లా ఫైర్ అధికారి క్రాంతి కుమార్తో పాటు డీఎఫ్ఓ, పోలీస్, రెవెన్యూ, ఎస్డీఆర్ఎఫ్, సాగునీటి శాఖ, వైద్య ఆరోగ్య శాఖ మరియు ఇతర లైన్ డిపార్ట్మెంట్ల అధికారులు ఐడీఓసీ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎన్డిఎంఏ లీడ్ కన్సల్టెంట్ మేజర్ జనరల్ సుధీర్ బహాల్ మాట్లాడుతూ జిల్లాల్లో వరదలు, అటవీ అగ్నిప్రమాదాలు లేదా ఇతర విపత్తులు సంభవించిన సమయంలో అధికార యంత్రాంగం వేగంగా, సమన్వయంతో స్పందించేందుకు ముందస్తు సిద్ధత ఎంతో అవసరమని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజెల ప్రాణ, ఆస్తి నష్టాలను తగ్గించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వరద ప్రభావిత ప్రాంతంగా గుర్తించబడిన నేపథ్యంలో వరదలు సంభవించిన సమయంలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు, సహాయక చర్యలు, అత్యవసర సేవల నిర్వహణ వంటి అంశాలపై ఈ కాన్ఫరెన్స్లో విస్తృతంగా చర్చించారు.
జిల్లాలో అటవీ అగ్నిప్రమాదాల నివారణ, ప్రమాదాలు సంభవించిన సమయంలో వివిధ శాఖలు సమన్వయంతో ఎలా స్పందించాలి, అగ్నిమాపక చర్యలను ఎలా చేపట్టాలనే అంశాలపై అధికారులకు అవగాహన కల్పించారు.
ఈ నెల 18న బూర్గంపాడు మండలంలో నిర్వహించనున్న మాక్ ఎక్సర్సైజ్ను అన్ని శాఖలు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని ఎన్డిఎంఏ ప్రతినిధులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచించారు. మాక్ డ్రిల్ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసి, అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.

# రికార్డు స్థాయిలో 2.18 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు...



- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- తప్పుడు వార్తలతో రైతుల్లో ఆందోళన సృష్టించవద్దు
- రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దు... ప్రభుత్వం పూర్తి స్థాయిలో పంటను కొనుగోలు చేస్తుంది

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**ఖమ్మం జిల్లాలో ఇప్పటివరకు రికార్డు స్థాయిలో 2.18 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.
వివిధ దినపత్రికల్లో మే 15న శుక్రవారం రోజున మొక్కజొన్న కొనుగోలు, లిఫ్టింగ్లో జాప్యం జరుగుతోందంటూ ప్రచురితమైన వార్తలు అసంపూర్ణ సమాచారం ఆధారంగా ప్రచురించబడినవని జిల్లా కలెక్టర్ రిజాయిండర్ జారీ చేశారు.
జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు జిల్లా యంత్రాంగం, టీజీ మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో సజావుగా కొనసాగుతోందని తెలిపారు.
యాసంగి సీజన్ 2025-26లో భారీ స్థాయిలో దిగుబడులు రావడంతో కొన్ని కొనుగోలు కేంద్రాల వద్ద లోడెడ్ వాహనాల కదలికలో తాత్కాలిక ఒత్తిడి ఏర్పడిందన్నారు. అధిక స్టాక్ నిల్వలు, పరిమిత అన్లోడింగ్ స్థలాల కారణంగా కొంత ఆలస్యం చోటుచేసుకున్నప్పటికీ, సమస్య పరిష్కారానికి యంత్రాంగం అత్యంత ప్రాధాన్యతతో చర్యలు తీసుకుంటోందన్నారు.
జిల్లాలో ఇప్పటివరకు రికార్డు స్థాయిలో 2.18 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు జరిగిందని, గతంలో ఎన్నడూ ఈ స్థాయిలో కొనుగోళ్లు జరగలేదని కలెక్టర్ తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అదనపు రవాణా వాహనాలు ఏర్పాటు చేయడం, ప్రత్యామ్నాయ గోదాములు, నిల్వ కేంద్రాలు సిద్ధం చేయడం జరుగుతోందన్నారు.
కొనుగోలు కేంద్రాల పనితీరును జిల్లా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని, ప్రభుత్వం నిర్ణయించిన ప్రమాణాల ప్రకారం కొనుగోళ్లు కొనసాగుతున్నాయని తెలిపారు.
జిల్లాలో మొక్కజొన్న, వరి పంట పండించిన రైతులకు ఏదైనా సమస్యలు ఉంటే తెలియజేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 1077 ను ఏర్పాటు చేశామని, కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు కలిగిన ధాన్యం, మొక్కజొన్న పంటకు ఎవరైనా కోతలు విధించిన లేక ఏ ఇతర సమస్య ఉన్న వెంటనే తమకు ఫిర్యాదు చేయాలని కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.
రైతులు అసత్య, అసంపూర్ణ వార్తలను నమ్మవద్దని, ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని ఆ రిజాయిండర్ లో స్పష్టం చేశారు.

# ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు: ఎస్సై వెంకటేష్ గౌడ్



**పెబ్బేరు మున్సిపాలిటీ మే /15 (సి కే న్యూస్ )**రాబోయే మే 27 బక్రీద్ పండుగ సందర్భంగా పెబ్బేరు పట్టణం మరియు మండల పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా గోవులు, దూడలు మరియు ఇతర పశువులను అక్రమంగా అమ్మడం, కొనుగోలు చేయడం మరియు అనుమతి లేకుండా తరలించడం తెలంగాణ గోవధ నిషేధం మరియు పశు సంరక్షణ చట్టం, 1977 ప్రకారం చట్టరీత్యా నేరమని ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి గోవుల అక్రమ రవాణా, వధ లేదా విక్రయాలకు పాల్పడిన వారిపై సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. పశువులను తరలించే వారు తప్పనిసరిగా సంబంధిత అనుమతి పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. బక్రీద్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెబ్బేరు పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక పోలీస్ బందోబస్తు, వాహన తనిఖీలు మరియు రాత్రి గస్తీ నిర్వహించబడతాయని తెలిపారు. ప్రజలు శాంతి భద్రతలను కాపాడుతూ పరస్పర మత సామరస్యాన్ని పాటించాలని, అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పెబ్బేరు ఎస్ఐ వెంకటేష్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

# సిపిఎం పార్టీ నాయకులు కటి కోలా దేవేందర్ కు నివాళులర్పించిన సిపిఎం పార్టీ నాయకులు .




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**ఖమ్మం జిల్లా చింతకాని మండలం ఎం నామవరం గ్రామ సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కటి కోలా దేవేందర్ రావు ఏడవ వర్ధంతి సందర్భంగా ఉదయం 8 గంటలకు సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి జిల్లపల్లి పెద్ద పుల్లయ్య అధ్యక్షతన వర్ధంతి సభ జరిగినది ఈ సభకు గ్రామంలోనే వివిధ పార్టీల ముఖ్య నాయకులు మరియు కుటుంబ సభ్యులు సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు పగడాల బాబురావు తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది సిపిఎం పార్టీ నామవరం గ్రామ శాఖ

# తూము తిరపయ్య నాగమ్మ గృహ ప్రవేశ కార్యక్రమము



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని గ్రామంలో తూము తిరపయ్య నాగమ్మగారి పేరున ఇందిరమ్మ ఇల్లు మంజూరై ఈ యొక్క ఇల్లు నిర్మాణ పనులను పూర్తిచేసుకుని గృహప్రవేశము ఏర్పాటు చేసుకోవడం జరిగినది ఈ సందర్భంగా తిరపయ్య గారు మాట్లాడుతూ

నాకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తరపున ఇంద్రమ్మ ఇల్లు మంజూరైనందుకు చాలా సంతోషపడుతున్నానని చాలా గర్వపడుతున్నానని గత ప్రభుత్వం చేయలేని పనులను మన కాంగ్రెస ప్రభుత్వం చేసి చూపిస్తున్నదని మా ఒక్కరికే కాకుండా మాలాంటి నిరుపేదలకు ఎంతోమందికి ఇల్లు లు వచ్చాయని వారందరూ సంతోషంతో ఉన్నారని అలాగే ఇంకా మిగిలి ఉన్న వారందరికీ కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందని కోరుకుంటున్నానని ఈ సందర్భంగా మాట్లాడటం జరిగింది ఈ యొక్క గృహప్రవేశమునకు ముఖ్య అతిథులుగా హాజరైన

చింతకాని గ్రామం మాజీ సర్పంచ్ మరియు ఖమ్మం జిల్లా మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కర్ గౌడ్ చింతకాని మాజీ సర్పంచ్ బండి సైదేశ్వర రావు


టిడిపి పార్టీ సీనియర్ నాయకులు మల్లెల వెంకటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్రానపు రామయ్య ఆడుకో కోటేశ్వరరావు దేశభయిన బాబురావు

టిఆర్ఎస్ నాయకులు ఆడుప పరుశురాం ముఖ్య అతిథులుగా విచ్చేసి ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో విద్యా వారోత్సవాలు మరియు సర్పంచులకు అవగాహన సదస్సు

మండల విద్యాశాఖ అధికారి

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.16 -5 -2026 అనగా నేడు ఉదయం రైతు వేదిక చింతకాని నందు మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో చదివి పదవ తరగతి ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన పాఠశాల విద్యార్థులకు సన్మానం మరియు ఆయా గ్రామ సర్పంచులు పాల్గొనే... .. పైన తెలియజేసిన ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ శ్రీజ మేడం మరియు ఎమ్మార్వో ఎంపీడీవో పాల్గొంటున్నారు కావున మిత్రులందరూ నేడు.ఉదయం 10 గంటలకు రైతు వేదిక వద్దకు హాజరు కాగలరని మనవి. చింతకాని మండల విద్యాశాఖ




## రైతు ల కోసం రోడ్డెక్కిన మార్కెట్ కమిటీ చైర్మన్ వెంగళరావు,



మే 15 (సీ కే న్యూస్) చేగుంట : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సి హెచ్ శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం నాడు మార్కెట్ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో పాలకవర్గంతో మండల కాంగ్రెస్ పార్టీ మరియు రెవెన్యూ అధికారుల సహకారంతో రైతుల కోసం రోడ్డు ఎక్కిన, చేగుంట మార్కెట్ కమిటీ చైర్మన్ తాడెం వెంగళరావు, తాసిల్దార్ శివప్రసాద్, ఏపిఎం దుర్గాప్రసాద్, రవాణా శాఖ అధికారులు పోలీస్ అధికారులు ఆధ్వర్యంలో చేగుంట మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం తరలించేందుకు నేరుగా రోడ్డెక్కారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ వెంగళరావు మాట్లాడుతూ మండలంలో రైతులకు కష్టాలు చూసి కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని రైస్ మిల్ తరలించడమే దేహంగా, చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ పక్రియ చేపట్టామని తెలిపారు,

ఈ కార్యక్రమం లో తాసిల్దార్ శివప్రసాద్, ఏపిఎం దుర్గాప్రసాద్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్, చేగుంట సర్పంచ్ సంద్రుగు ప్రవంతి సతీష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు, ముజామిల్, స్టాలిన్, ఆంజనేయులు, బాల్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు, శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ,

కొండి శ్రీనివాస్, ఇబ్రహీంపూర్ ఉపసర్పంచ్ చౌదరి శ్రీనివాస్, రాజు మహేష్ నర్సింలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలతో బడిబాట లో ప్రైవేట్ స్కూలు వల్ల పేద కుటుంబాల ఎలా. నష్టపోతున్నారు అవగాహన కార్యక్రమం



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చిన్న మండవ జిల్లా పరిషత్ హై స్కూల్ (15.5.26) ఉపాధి హామీ కూలీలకు బడిబాట లో భాగంగా ప్రైవేటు స్కూళ్లు వల్ల పేద కుటుంబాలు ఎలా నష్టపోతున్నాయో అవగాహన మరియు ప్రభుత్వ బడి లోనే పిల్లలను చేర్పించాలని విజ్ఞప్తి చేస్తున్న సర్పంచ్,, రామచంద్ర రావు స్కూల్ ప్రిన్సిపాల్ రాంబాబు ఉపాధ్యాయులు స్కూల్ పిల్లలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## అంధకార స్థితిలోకి ప్రజలను నెట్టివేసిన బీజేపీ ప్రభుత్వం

- పెట్రో ధరల పెంపుపై ఐ.ఎఫ్.టి.యు. జాతీయ కార్యదర్శి షేక్ షావలి
- పెంచిన ధరలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్.

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సి కే న్యూస్కేంద్రంలోని ఎన్.డి.ఏ. బీజేపీ నరేంద్రమోదీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా అమలులోకి వచ్చిన పెట్రో పెంపు ధరలను వెంటనే రద్దు చేయాలని ఐ.ఎఫ్.టి.యు. జాతీయ కార్యదర్శి షేక్ షావలి డిమాండ్ చేశారు. 2026, మే-15 వ తేదీన జారీచేసిన పత్రిక ప్రకటనలో 147 కోట్లమంది భారతదేశ ప్రజలను అంధకారంలోకి నెట్టివేసే పెట్రోల్, డీజిల్ ధరల పెంపు దుర్మార్గమైన, అమానుష ప్రజా వ్యతిరేక మైన చర్య అని ఎండగట్టారు. పశ్చిమాశియా దేశాలలో జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో ఏర్పడిన సంక్షోభం వలన ఆయిల్ కంపెనీలు చేపట్టిన నిర్ణయంలో బాగమే పెట్రో ధరల పెంపు అని కేంద్ర ప్రభుత్వం అనడాన్ని తీవ్రంగా ఖండించారు. అంతర్జాతీయ స్థాయిలో ఈరోజు ఆయిల్ చమురు సంక్షోభంలో పడడానికి అమెరికా డోనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ నేతాన్యాహు తోపాటు భారత ప్రదాని నరేంద్రమోదీ కూడ ఒకరని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అమెరికా సామ్రాజ్యావాదానికి లొంగిపోయిన నరేంద్రమోదీ, దేశాన్ని మరో నయా వలస దేశంగా మార్చి, అన్నిరకాల అమెరికా దోపిడీకి సంభందించిన ఒప్పందాలు చేసుకొన్నాడని మండిపడ్డారు. దేశ సార్వభౌమాదికారాన్ని అమెరికా డోనాల్డ్ ట్రంప్ కు తాకట్టుపెట్టి, అన్నివర్గాల ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బశారని అన్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలు అయిన వెంటనే ఇలాంటి అప్రజాస్వామిక చర్యలు, విధానాలతో దేశ ప్రజలను ఇంకా త్యాగాలకు సిద్ధపడాలని చెప్పడం ఇంతకన్న సిగ్గుచేటు మరోకటి ఉండదని అన్నారు. అన్నిరంగాలు తీవ్ర సంక్షోభంలోకి కూరుకుపోయి, అప్పుల దేశంగా మార్చేసి, అగమ్యగోచరంలోకి వివిధ శ్రామిక, మధ్యతరగతి ప్రజలను, ఉద్యోగస్థులను నెట్టివేసిందని అన్నారు. ఇప్పటికే ఏఐ వలన అనేక సాఫ్ట్వేర్ కంపెనీలలో పనిచేస్తున్న ఉద్యగులను



ఇంటికి పింపిస్తున్నారని, ఇంకా కొందరి ఉద్యోగస్తులకు వారి ఉద్యోగ భద్రతా గాలిలో దీపంలా ఊగిసలాడుతున్నారని అన్నారు. మూలిగే నక్కపై తాటికాయ పఢ్డ చందంగా ఆత్మహత్యలు,అర్ధకాలి, పస్థులు,చాలిచాలని విద్య, ఉద్యోగం , ఉపాధి సౌకర్యాలు, వేతనాలు లేక తల్లడిల్లుతున్న ప్రజానీకంపై పెట్రో ధరల పెంపు మోయలేని పెనుబారం అని అని అన్నారు. ఇప్పటికే పెరిగిన నిత్యవసర ధరలతో ప్రజలు అల్లాడి పోతున్నారని అన్నారు. దీనికి తోడు పెట్రో ధరలతో ఇతర వస్తువుల ధరలు అమాంతం పెరిగి, ప్రజల కొనుగోలు శక్తిని దెబ్బతీస్తాయని గుర్తుచేశారు. వెంటనే దేశంలోని బీజేపీయేతర ప్రభుత్వాలు, ప్రజలు పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను బలంగా తిరస్కరించాలని కోరారు. తద్వారా ప్రశ్నార్థకంగా మారుతున్న భారత రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కుతో పాటు కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అన్నిరకాల అప్రజాస్వామిక మతతత్వ రాజకీయ విధానాల ఫాసిజం నుండి దేశాన్ని కాపాడుకోవల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా షేక్ షావలి వ్యాఖ్యానించారు.

## తొలి తెలుగు కవిత్రి మొల్లమాంబ విగ్రహ ప్రతిష్టాపన

- మహిళా విద్యాసాహిత్య రంగంలో తన జీవితం స్ఫూర్తిదాయకం
- మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీ లక్ష్మీ రామానంద్



నర్సంపేట సి కే న్యూస్

ఉమ్మడి వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో తొలి తెలుగు సాహితీ చరిత్రలో అత్యంత ప్రసిద్ధి చెందిన ఆతుకూరి మొల్ల (మొల్లమాంబ) విగ్రహ ప్రతిష్టాపన శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీ లక్ష్మీ రామానంద్ చేతుల మీదుగా ప్రారంభించారు..ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ...తెలుగు భాషాభివృద్ధికి మొల్లమాంబ చేసిన సేవలు తరతరాలకు ఆదర్శమని అన్నారు. 550 సంవత్సరాల క్రితం శ్రీకృష్ణదేవరాయల కాలంలో మహిళలు విద్య, సాహిత్య రంగాల్లో ముందుకు రావడానికి మొల్లమాంబ జీవితం స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఇంత గొప్ప కవిత్రి కుమ్మరి కులంలో జన్మించడం సంతోషతగా విషయం అని తెలియపరచారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు చిలువేరు కొమ్మాలు, కందికొండ తిరుపతి, చిలువేరు వెంకటేశ్వర్లు, కుమారస్వామి, కొమురయ్య, రాజహంస, చెల్పూరి రాజమౌళి, లింగాల విజయ్, రాజేందర్, పాలడుగుల కుమారస్వామి, పైడయ్య సారంగం కుల బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# మదర్ తెరిసా చారిటబుల్ సొసైటీ లీగల్ అడ్వైజర్‌గా కల్లోజు జయరాజ్ నియామకం..



రంగారెడ్డి జిల్లా, ఎల్బీనగర్, సి కే న్యూస్:ప్రముఖ హైకోర్టు న్యాయవాది కల్లోజు జయరాజ్‌ను మదర్ తెరిసా చారిటబుల్ సొసైటీ లీగల్ అడ్వైజర్‌గా నియమించినట్లు సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు చేపూరి శంకర్ తెలిపారు. ఈ మేరకు సొసైటీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో చేపూరి శంకర్, జయరాజ్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చేపూరి శంకర్ మాట్లాడుతూ.. కల్లోజు జయరాజ్ గత కొన్ని సంవత్సరాలుగా సామాజిక, ప్రజా సమస్యలపై న్యాయపరంగా పోరాటం చేస్తూ ప్రజలకు సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. వారి సేవలను గుర్తించి మదర్ తెరిసా చారిటబుల్ సొసైటీకి లీగల్ అడ్వైజర్‌గా బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. అనంతరం కల్లోజు జయరాజ్ మాట్లాడుతూ.. సొసైటీ ఆశయాలకు అనుగుణంగా న్యాయపరమైన సేవలు అందిస్తూ సంస్థకు పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ సందీప్, ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

మానవ చరిత్రలో యుద్ధాలెప్పుడూ రెండు ముఖాలు కలిగిన నాణేలే. ఒకవైపు అప్పుల భారం మోస్తున్న దేశాల్లో లక్షలాది సామాన్యుల కన్నీళ్లు.. మరోవైపు కార్పొరేట్ కంపెనీల ఖజానాలో పోగుపడుతున్న కాసులు. ఇరాన్‌తో అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం సైతం ఈ చారిత్రక సత్యానికి రుజువే. ఇరాన్ హర్మూజ్‌ను మూసివేసిన క్షణంనుంచీ ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై దాని ప్రభావం అగ్నిపర్వత విస్ఫోటనమైంది. ఫిబ్రవరి చివరినాటికి రవాణా దాదాపు స్తంభించిపోవడంతో ఇంధన మార్కెట్లు రోలర్ కోస్టర్‌గా మారాయి. పెట్రోల్ ధరలు భగ్గుమన్నాయి. రవాణావ్యయాలు అదుపుతప్పి.. నిత్యావసరాలు మండుతున్నాయి. సామాన్యుడి బడ్జెట్లు అతలాకుతలమయ్యాయి. ప్రభుత్వాలు సబ్సిడీల భారంతో సతమతమయ్యాయి. చిన్న వ్యాపారులు, రైతులు, కూలీలు -ఒక్కమాటలో చెప్పాలంటే ఆర్థిక వ్యవస్థ మొత్తాన్ని నడిపించే సామాన్యులు తట్టుకోలేని ఒత్తిడిలో చిక్కుకున్నారు. అయితే -ఇదే సంక్షోభం నేపథ్యంలో ప్రపంచంలోని కొన్ని పెద్ద కంపెనీలు మాత్రం చరిత్రలోనే అత్యధిక లాభాలను కళ్లజూస్తున్నాయి. ఇది యాదృచ్ఛికం కాదు. ఆధునిక పెట్టుబడిదారీ వ్యవస్థ నైజం. ఒకరి విషాదం మరొకరి వ్యాపార అవకాశంగా మారే క్రూర వాస్తవం కళ్లముందు కనిపిస్తోంది. ఈ సంక్షోభంలో అత్యధికంగా లాభపడిన వర్గాల జాబితాలో మొదట నిలిచేవి చమురు, సహజ వాయు కంపెనీలు. బ్రిటిష్ పెట్రోలియం మొదటి మూడు నెలల్లోనే లాభాలు రెండింతలు పెంచుకుని 3.2 బిలియన్ డాలర్లకు చేరింది. విశ్లేషకుల అంచనాలను మించి.. షెల్ 6.92 బిలియన్ డాలర్ల లాభాలను ప్రకటించింది. టోటల్ ఎనర్జీస్ తన లాభాలను 29 శాతం పెంచుకుని 5.4 బిలియన్ డాలర్లకు చేర్చింది. ఈ కంపెనీలకు సొంత ట్రేడింగ్ విభాగాలుండటంతో, ఈ మూడు యూరోపియన్ దిగ్గజాలు యుద్ధం కారణంగా 2025 చివరి క్వార్టర్‌తో పోలిస్తే 2026 తొలి క్వార్టర్‌లో అదనంగా 3.3 బిలియన్ నుంచి 4.75 బిలియన్ డాలర్ల ట్రేడింగ్ లాభాలు పిండుకున్నాయి. సామాన్య మనిషి పెట్రోల్ బంక్‌వద్ద గుండె చేతిలో పట్టుకుని ధర చూస్తుంటే, ఈ కంపెనీల బోర్డ్‌రూమ్‌లో జరుపుకున్న పండగ ఇది. ఇంధనరంగం మాత్రమే కాదు, వాల్ స్ట్రీట్ బ్యాంకులు సైతం యుద్ధాన్ని అనుకూలంగా మార్చుకున్నాయి. జేపీ మోర్గాన్ ట్రేడింగ్ విభాగం రికార్డుస్థాయిలో 11.6 బిలియన్ డాలర్ల ఆదాయం ఆర్జించింది. ఇది ఏడాది క్రితంతో పోలిస్తే 20 శాతం ఎక్కువ. బ్యాంక్ ఆఫ్ అమెరికా, మోర్గాన్ స్టాన్లీ, సిటీ గ్రూప్, గోల్డ్‌మన్ సాక్స్, వెల్స్ ఫార్గోతో కలిపి ఈ ఆరు బ్యాంకులు మొత్తం 47.4 బిలియన్ డాలర్ల లాభాలు నమోదు చేశాయి, ఒక్క త్రైమాసికంలో! యుద్ధ భయంతో పెట్టుబడిదారులు రిస్క్ ఉన్న ఆస్తులు వదిలించుకుని సురక్షితమైన పెట్టుబడుల వేట మొదలుపెట్టారు. ఈ హడావుడిలో జరిగిన భారీ ట్రేడింగ్ లావాదేవీలు నేరుగా బ్యాంకుల లాభాలుగా మారాయి. ఒకవైపు పెట్టుబడులు నష్టపోతున్న చిన్న ఇన్వెస్టర్లు, మరోవైపు ఆ అస్థిరత నుంచి లాభపడే పెద్ద బ్యాంకులు -ఈ వైరుధ్యం ఆర్థిక వ్యవస్థలో నెలకొన్న అసమానతలకు అద్దం పడుతుంది. రక్షణ రంగం కూడా ఈ జాబితాలో ముందు వరుసలో ఉంది. నార్త్‌రోప్ గ్రూమ్మన్ ఒక్క క్వార్టర్‌లోనే 9.8 బిలియన్ డాలర్ల కొత్త ఆర్డర్లు సాధించి, మొత్తం 96 బిలియన్ డాలర్ల బ్యాక్‌లాగ్‌ను నిర్మించుకుంది. ఆ సంస్థ నికర లాభం 481 మిలియన్ల నుంచి 875 మిలియన్ డాలర్లకు ఎగిసింది.

### యుద్ధం వెనుక బ్యాలెన్స్‌షీట్!

లాక్‌హీడ్ మార్టిన్, బోయింగ్, బీఏఈ సిస్టమ్స్‌వంటి ఇతర ఆయుధ దిగ్గజాలు కూడా రికార్డు ఆర్డర్లు పేరుకుపోయినట్టు నివేదించాయి. ఈ సంఘర్షణ వాయు రక్షణలోని లోపాలను బహిర్గతం చేయడంతో, ప్రభుత్వాలు మిస్సైల్ డిఫెన్స్, కౌంటర్ డ్రోన్ సిస్టమ్స్, మిలిటరీ హార్డ్‌వేర్‌లపై వ్యయం పెంచడానికి పోటీ పడ్డాయి. ప్రభుత్వ ఖజానానుంచి పౌరుల పన్నుల డబ్బు.. కంపెనీల బ్యాలెన్స్ షీట్‌లలోకి వెళ్లిపోయింది. ఒక దేశంలో మనిషి గాయపడితే, వేరే దేశంలో ఆయుధ కంపెనీ లాభపడుతుంది. ఈ సమీకరణ ఎంత నిర్దాక్షిణ్యంగా పనిచేస్తుందో అంకెలు చెప్తున్నాయి.

అయితే ఈ సంక్షోభం మరో కోణంలో ఒక అవకాశాన్ని కూడా తెరిచింది. పునరుత్పాదక ఇంధన రంగంవైపు ప్రపంచం వేగంగా మళ్లడం. హర్మూజ్ జలసంధి మూసుకుపోవడంతో ప్రపంచ ఇంధన భద్రత ఎంత దుర్బలంగా ఉందో బట్టబయలైంది. ట్రంప్ ప్రభుత్వం 'డ్రిల్ బేబీ డ్రిల్' అని నినాదమిస్తున్నా, వాస్తవ పరిస్థితులు వేరేదిశగా నడిచాయి. ఫ్లోరిడాకు చెందిన నెక్స్ట్ ఎరా ఎనర్జీ షేర్లు ఈ ఏడాది 17 శాతం పెరిగాయి. డానిష్ విండ్ పవర్ దిగ్గజాలు వెస్టాస్, ఓర్‌స్టెడ్ భారీ లాభాలు ప్రకటించాయి. బ్రిటన్‌కు చెందిన ఆక్టోపస్ ఎనర్జీ ప్రకారం, ఫిబ్రవరి చివరి నుంచి సోలార్ ప్యానెల్స్ అమ్మకాలు 50 శాతం ఎగిసాయి. హీట్ పంప్ అమ్మకాలు ఒక్క మార్చి తొలి మూడు వారాల్లోనే 51 శాతం పెరిగాయి. ఈవీ చార్జర్ అమ్మకాలు 20 శాతం ఎగిశాయి. పెట్రోల్ ధరల మంట భరించలేక ప్రజలు ఎలక్ట్రిక్ వాహనాలవైపు మొగ్గు చూపడంతో ఆ రంగంలో డిమాండ్ పెరిగింది. ఇక్కడ ఒక ముఖ్యమైన ప్రశ్న తలెత్తుతుంది. పునరుత్పాదక ఇంధన రంగం లాభపడటం నిజంగా సానుకూలమైన మార్పుకు సంకేతమా? లేదా కార్పొరేట్ ప్రపంచం ఏ సంక్షోభాన్నయినా సొమ్ము చేసుకోగలిగే నైపుణ్యానికి మరో రూపమా? ఈ రెండూ కొంతవరకు నిజమే. సౌరశక్తి, పవన విద్యుత్‌వైపు వెళ్లడం దీర్ఘకాలంలో సానుకూలమే అయినా, ఆ మార్పు కూడా ఒక సంక్షోభం నడిపిస్తుందంటే అందులో చేదు వాస్తవముంది. మొత్తంగా ఈ యుద్ధం మనకు నేర్పిన పాఠమేమిటంటే -ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఏర్పాటే ఈ విధంగా ఉంది. సంఘర్షణలు, సంక్షోభాలు, అస్థిరతలు సామాన్యుల జీవితాలను కుదేలు చేస్తాయి కానీ, అదే సమయంలో నిర్దిష్ట వ్యవస్థల్లో పాగా వేసిన పెద్ద కంపెనీలు అస్థిరతనుంచే లాభం పిండుకుంటాయి. ఈ వైరుధ్యాన్ని గుర్తించడం, చర్చించడం, సవాలు చేయడం -అదే ఒక జాగ్రత్తగల ప్రజాస్వామిక సమాజం చేయగలిగే అత్యంత ముఖ్యమైన పని. చరిత్రలో ప్రతి యుద్ధం, ప్రతి సంక్షోభం ఇదే నమూనానే అనుసరించింది. మొదటి ప్రపంచ యుద్ధంనుంచి ఇరాక్ యుద్ధం వరకు, కోవిడ్ మహమ్మారినుంచి ఉక్రెయిన్ సంఘర్షణ వరకు, లాభాల వేటలో ఉన్న వ్యవస్థ ఎప్పుడూ సామాన్యుని కష్టాలనే తన ఆయుధంగా మలచుకుంది. ఈ నిర్దాక్షిణ్య నమూనాను ఛేదించాలంటే కేవలం ప్రభుత్వాలపై విమర్శలు సరిపోవు పౌర సమాజం, మీడియా, పరిశోధకులు, విద్యావేత్తలు కలిసి ఈ లాభాల గణితాన్ని బట్టబయలు చేయాల్సిన అవసరముంది. ప్రజాస్వామ్యం అంటే కేవలం ఓటు వేయడం కాదు; సంఖ్యల వెనుక దాగున్న సత్యాలను ప్రశ్నించడం కూడా!!



## మార్కులు సరే.. మనుగడ సంగతి?

బాటనీ ప్రాక్టికల్ పరీక్షలో ఒక విద్యార్థిని గోధుమలను చూసి గుర్తుపట్టలేకపోయింది. ఆ అమ్మాయి ప్రతిరోజూ చపాతీలు తింటుంది. కానీ చపాతీ పిండి ఎక్కడి నుంచి వస్తుందో తెలియదు. ఇది ఒక్క విద్యార్థిని వైఫల్యం కాదు. మన విద్యా వ్యవస్థకు, పెంపకానికి పట్టిన అద్దం. నగరాల్లో పెరిగే పిల్లలకు ఇల్లు, స్కూలు, పరీక్షలు, మాల్స్.. ఇవే వారి ప్రపంచం. కూరగాయల పేర్లు సరిగ్గా తెలియవు. మార్కెట్లో పప్పుధాన్యాలను గుర్తుపట్టలేరు. బియ్యం పెద్ద చెట్లకు కాస్తాయని భావించే పిల్లలూ ఉన్నారు. ఇది నవ్వుకునే విషయం కాదు, ఆలోచించాల్సిన విషయం.

పాఠ్య పుస్తకాల్లో నేర్చుకున్న జ్ఞానానికి, నిజ జీవితానికి మధ్య పెరిగిపోతున్న ఈ దూరమే అసలు సమస్య. ఒక విత్తనం నేలలో పడి మొలకెత్తి, పంటగా మారి, మన పళ్లెంలో అన్నంగా కూర్చుంటుంది. ఈ ప్రయాణం పిల్లలకు తెలియకపోవడం వల్ల వారికి ఆహారంతో, ప్రకృతితో, శ్రమతో అనుబంధమే లేకుండా పోతోంది. బ్యాంకు ఎలా పనిచేస్తుందో, పోస్టాఫీసుకు ఎందుకు వెళ్తారో, ప్రభుత్వ కార్యాలయంలో ఏం జరుగుతుందో -ఇవన్నీ తెలియని యువత రేపటి సమాజంలో సమర్థంగా నిలబడగలదా అన్నది సందేహమే.

పరిష్కారం చాలా సులభం. పిల్లలను బయటికి తీసుకెళ్లడం. సెలవుల్లో పొలం చూపించండి. రైతు పని అర్థం చేయించండి. ధాన్యం ఇంటికి చేరే వరకు జరిగే ప్రతి మార్పూ వివరించండి. పరిసరాల్లోని చెట్లను, వాటిపై వాలే పక్షులను పరిచయం చేయండి. నీటి వనరులు, పాడి పశువుల పెంపకం, రోజువారీ వ్యవహారాలు -వీటన్నిటిలో పిల్లలను భాగస్వాములను చేయండి. పుస్తకాల్లో చదివిన విషయాలు అనుభవంలోకి దిగినప్పుడే అవి నిజమైన విద్యగా మారతాయి. బావిలో కప్పలకు బయటి ప్రపంచం కనిపించదు. మన పిల్లలు అలా కాకూడదంటే, మనమే వారికి ఆ కిటికీ తెరవాలి.

ఒకప్పుడు ఇంట్లో నానమ్మ, తాతయ్యలు, పక్కింటి పెద్దలు పిల్లలకు సహజమైన పాఠశాలలుగా ఉండేవారు. "ఈ ఆకును గుర్తుపట్టు. ఈ పక్షి పేరేమిటో చెప్పు. ఈ చేను ఎలా దున్నుతారో చూడు" అని ప్రతి మాటలో ఒక పాఠం ఉండేది. ఇప్పుడు ఆ స్థానంలో స్మార్ట్‌ఫోన్ స్క్రీన్‌లు వచ్చి కూర్చున్నాయి. కోవిడ్ తర్వాత పిల్లల ప్రపంచం మరింత కుచించుకుపోయింది. క్లాస్‌రూమ్ నుంచి ఆన్‌లైన్ క్లాస్‌కు, ఆన్‌లైన్ క్లాస్ నుంచి యూట్యూబ్ షార్ట్‌లకు, షార్ట్‌లనుంచి గేమ్‌లకు. ఈ సంకుచిత చక్రాన్ని ఛేదించే బాధ్యత తల్లిదండ్రులదే, ఉపాధ్యాయులదే, సమాజానిదే. వారాంతంలో ఒక గంట కూరగాయల మార్కెట్‌కు, నెలకొకసారి ఒక గ్రామానికి, ఏడాదికొక్కసారైనా ఒక పొలానికి తీసుకెళ్తే.. ఆ పిల్లల జీవితంలో పుస్తకాలు ఇవ్వలేని విలువైన పాఠాలు చేరతాయి. అది వారి భవిష్యత్ జీవన గమనాన్నే మార్చేస్తాయి.

# పసిఫిక్‌లో భారత్ నిశ్శబ్ద వ్యూహం

సుదూర పసిఫిక్ మహాసముద్రంలో చిన్న చిన్న ద్వీపాలు చల్లటి అలల మధ్య తేలుతుంటాయి. ఆ ద్వీపాల గురించి వార్తల్లో అమెరికా, చైనా, ఆస్ట్రేలియా, జపాన్ పేర్లే వినిపిస్తుంటాయి. భారతదేశం ప్రస్తావన అరుదు. కానీ ఇటీవల భారత విదేశాంగ సహాయమంత్రి పవిత్ర మార్గరీటా వనువాటు, తువాలు ద్వీపదేశాల్లో పర్యటించడం ఈ నిశ్శబ్దాన్ని ఛేదించింది. ఇది కేవలం దౌత్య పర్యటనే కాదు -భారతదేశం తన భౌగోళిక, వ్యూహాత్మక దృష్టిని పసిఫిక్‌వైపు స్థిరంగా మళ్లిస్తోందని చాటే సంకేతం. 'యాక్ట్ ఈస్ట్' విధానం ఒకప్పుడు ఆగ్నేయాసియా వరకే పరిమితంగా చూసిన వారికి, ఇప్పుడది పసిఫిక్ ద్వీపాల వరకూ విస్తరించడం ఆశ్చర్యం కలిగించవచ్చు. అయితే ఈ విస్తరణ వెనుక స్పష్టమైన ఆలోచన, పటిష్ఠమైన వ్యూహముంది. భారతదేశం పసిఫిక్ ద్వీపదేశాలతో సంబంధాలు పెంచుకోవడం 2014లో ప్రారంభమైంది. పద్నాలుగు పసిఫిక్ ద్వీపదేశాలతో ఒకేసారి దౌత్య సంబంధాలను పటిష్ఠం చేయాలని నిర్ణయించినప్పుడు అది కొత్త అధ్యాయానికి తెరలేపింది. అప్పటి నుంచి ఈ దశాబ్దం పైగా కాలంలో ఆ సంబంధాలు క్రమంగా, నిదానంగా, నిరంతరంగా పరిపక్వం చెందాయి. మార్గరీటా తాజా పర్యటన ఆ పరిణామ ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయి. వనువాటు ప్రధాని జోథమ్ నాపట్‌తో సమావేశం, విదేశాంగ మంత్రి జేవియర్ ఇమాన్యుయెల్ హ్యారీతో ద్వైపాక్షిక చర్చలు -ఇవి కేవలం సౌజన్య భేటీలు కావు. డిజిటల్ అభివృద్ధి, వాతావరణ మార్పుల నిభాయింపు, ఆర్థిక సహకారంవంటి సుస్థిరమైన అంశాలపై జరిగిన లోతైన సంభాషణలు. భారత్ సహకారంతో వనువాటులో నడుస్తున్న సమాచార సాంకేతిక ఉత్కృష్ట శిక్షణ కేంద్రం -సీఈఐటీను మంత్రి స్వయంగా సందర్శించి అక్కడి విద్యార్థులతో మాట్లాడటం అర్థవంతమైన సంకేతం. ఆహార ధాన్యాల సరఫరా, అదనపు ఐటీ హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ సహాయం, 'హీల్-ఇన్-ఇండియా' కార్యక్రమం కింద వనువాటు రోగులకు భారతదేశంలో వైద్య చికిత్స -ఇవన్నీ ఆచరణలో కనిపించే నిబద్ధత. తువాలులో సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ కోసం చెక్కు అందజేయడం, సముద్ర అంబులెన్స్ సదుపాయం కల్పించడం ఈ చిన్న చిన్న సాయాలు పెద్ద నమ్మకాన్ని నిర్మిస్తాయని భారత్‌కు తెలుసు.


వనువాటు, తువాలువంటివి వందల కిలోమీటర్ల విస్తీర్ణంలో లక్షల జనాభా కూడా లేని చిన్నపాటి ద్వీపదేశాలు. మరి వీటిపై ఇంత దృష్టి ఎందుకు? సమాధానం ఒక్కటే -వ్యూహాత్మక ప్రాధాన్యం. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో కీలకమైన సముద్ర మార్గాల మధ్య ఉన్న ఈ ద్వీపాలు, భవిష్యత్తులో ప్రపంచ రాజకీయాల్లో చదరంగపు గడులు. ప్రపంచ వాతావరణ చర్చల్లో ఈ చిన్న ద్వీపదేశాలదే ప్రధాన స్వరం. ముఖ్యంగా తువాలు సముద్ర మట్టం పెరుగుదల వల్ల అస్తిత్వ సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ఐక్యరాజ్యసమితిలో ఈ దేశాల ఓట్లు, అంతర్జాతీయ వేదికలపై వాటి మద్దతు -ఇవన్నీ చిన్నవిగా కనిపించినా, మొత్తంగా కలిపితే పెద్ద తూకమే. అమెరికా, ఫ్రాన్స్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌వంటి సంప్రదాయ శక్తులు ఎప్పటినుంచో ఇక్కడ పలుకుబడి కలిగి ఉన్నాయి. అయితే ఇటీవలి కాలంలో చైనా కూడా ఈ



ద్వీపదేశాల్లో వేగంగా పాగా వేస్తోంది, భారీ మౌలిక సదుపాయ ప్రాజెక్టులు, రుణ ఒప్పందాలు, దౌత్య మద్దతు ద్వారా! ఈ పెరుగుతున్న పోటీ నేపథ్యంలో భారత్ పసిఫిక్ ప్రాంతంలో చురుగ్గా ఉండటం అత్యంత అవసరమైంది.

అయితే భారతదేశం తన పోటీదారులతో పోటీ పడే పద్ధతిలో కాకుండా, తన సొంతమార్గంలో ముందుకు వెళ్తోంది. చైనా తరహాలో అప్పులతో కూడిన మౌలిక సదుపాయ ప్రాజెక్టులు కాదు.. భారత్ ఎంచుకున్న దారి నైపుణ్య అభివృద్ధి, మానవ వనరుల పెంపు. ఐటీ రంగంలో శిక్షణ ఇవ్వడం, వైద్య సహాయం అందించడం, ఆహార భద్రతకు తోడ్పడటం -ఇవి తక్షణ రాజకీయ లాభాల కోసం చేసే పెట్టుబడులు కాదు. దీర్ఘకాలిక విశ్వాసాన్ని నిర్మించే కృషి. ఒక దేశం మీకు రోడ్లు కడతామని వస్తే, మరొకరు మీ పిల్లలకు నైపుణ్యాలు నేర్పిస్తామని వస్తే -రెండిటిలో ఏది స్థిరమైన బంధాన్ని నిర్మిస్తుందో చెప్పే అవసరం లేదు. ఈ తేడాను పసిఫిక్ ద్వీపదేశాలు అర్థం చేసుకుంటున్నాయి. అందుకే భారత్‌ను ఒక నమ్మకమైన భాగస్వామిగా ఆదరిస్తున్నాయి. ఇవి కేవలం సహాయం మీద ఆధారపడే చిన్న దేశాలు కాదని, అభివృద్ధిలో, భౌగోళిక రాజకీయాల్లో ఉమ్మడి భాగస్వాములని భారత్ చెప్పడం -ఈ సంబంధాన్ని మరింత సమాన స్థాయిలో నిలబెడుతుంది, గౌరవంగా చేస్తుంది.

మార్గరీటా పర్యటన ముగిసింది. కానీ దాని ప్రభావం మాత్రం చాలాకాలం నిలిచి ఉంటుంది. భారత మంత్రులు వరసగా వనువాటులో పర్యటించడం -ఇది పసిఫిక్ ద్వీపాలకు భారత్ ఇస్తున్న ప్రాధాన్యానికి స్పష్టమైన సంకేతం. ఇండియా-పసిఫిక్ ద్వీపదేశాల సహకార వేదిక (ఫిపిక్) ద్వారా, యాక్ట్ ఈస్ట్ విధానం ద్వారా ఈ సంబంధాలు మరింత విస్తరిస్తాయి, బలపడతాయి. ఒకప్పుడు భారతదేశానికి అటు ఆగ్నేయాసియా వరకు కూడా తన ప్రభావం విస్తరించడం సవాలుగా ఉండేది. ఇప్పుడు అది పసిఫిక్ మహాసముద్రం మధ్యలో ఉన్న చిన్న ద్వీపాల్లో కూడా తన ముద్ర వేస్తోంది.. నిశ్శబ్దంగా, నిరాడంబరంగా, నిర్ణయాత్మకంగా. ప్రపంచ రాజకీయాల్లో గొంతు పెంచాలంటే గొడవలు పెట్టుకోవాల్సిన అవసరం లేదు. నమ్మకాన్ని నిర్మించగలిగితే చాలు. ఆ పాఠాన్నే భారత్ పసిఫిక్‌లో ఆచరణలో చూపిస్తోంది. ఈ నిశ్శబ్ద వ్యూహం వెనుక మరో కీలకమైన కోణం కూడా దాగి ఉంది. అది ప్రవాస భారతీయుల వారసత్వం. ఫిజీ, పపువా న్యూ గినియా వంటి దేశాల్లో శతాబ్దాల కిందటే స్థిరపడిన భారత మూలాల ప్రజలు ఆ సమాజాలతో సహజమైన సాంస్కృతిక వంతెనలుగా నిలిచారు. యోగా దినోత్సవాలు, హిందీ భాషా శిక్షణ, ఆయుర్వేద కేంద్రాలు, బాలీవుడ్ సంగీత ప్రభావం.. ఇవన్నీ 'సాఫ్ట్ పవర్' అని పిలువబడే మెత్తని ప్రభావ సాధనాలు. ఇంకా చెప్పాలంటే, పసిఫిక్ ద్వీపాలు ఎదుర్కొంటున్న అతిపెద్ద ప్రమాదం -వాతావరణ సంక్షోభం విషయంలో భారతదేశం 'గ్లోబల్ సౌత్' గొంతుకగా అంతర్జాతీయ వేదికలపై వాటి పక్షాన నిలబడుతోంది. చైనా చేయగలిగేది భారీ నిర్మాణాలు మాత్రమే అయితే, భారత్ చేయగలిగేది మనుషుల మధ్య సంబంధాన్ని కలిపే వంతెనలు, ఉమ్మడి ఆందోళనలపై ఒకే గొంతుక. అదే ఈ దౌత్య ప్రయాణానికి అసలైన బలం. ఇది ఇనుప కడ్డీలతో నిర్మించేది కాదు, నమ్మకంతో అల్లే బంధం!




గడిచిన నిన్న తిరిగి రాదు. రాబోయే రేపు ఇంకా చేతికి అందలేదు. మన దగ్గర ఉన్నది ఈ క్షణం మాత్రమే. దాన్ని వదులుకుంటే మళ్ళీ అడిగే అవకాశం లేదు. సమయం నీకోసం ఆగదు.. నువ్వే సమయంతో పరిగెత్తాలి.

ప్రతిరోజూ అద్దం ముందు నిలబడతావు కదా.. అందులో కనిపించే మనిషి నిన్న కంటే మెరుగ్గా ఉన్నాడా? లేదా? ఆ సమాధానమే నీ క్రమశిక్షణకు అసలైన పరీక్ష. బయటి ప్రపంచం నిన్ను కొలవడానికి ముందే.. నువ్వు నిన్ను నువ్వు కొలుచుకోవాలి.

-మహాదేవ

**వింతల్లో వింతలు**

## సముద్రం మిస్సైన లైట్‌హౌస్



రష్యాలోని ఆస్త్రఖాన్ ప్రాంతంలో విశాలమైన ఎడారి స్టెప్పీ మధ్య ఒక వింత నిర్మాణం ఆకాశంవైపు చూస్తూ నిలబడి ఉంది. ఇది ఒక లైట్‌హౌస్. సాధారణంగా సముద్ర తీరంలో మాత్రమే కనిపించాల్సిన నిర్మాణం, ఇక్కడ మాత్రం కాస్పియన్ సముద్రం నుండి దాదాపు 30 కిలోమీటర్ల దూరంలో, పొడి భూమి మధ్యలో ఒంటరిగా నిలబడి ఉంది. దీని పేరు 'పెట్రోవ్‌స్కీ లైట్‌హౌస్'. దీని వెనుక చరిత్ర ఆసక్తికరం. 1722లో పీటర్ ది గ్రేట్ చక్రవర్తి పర్షియా దాడి సమయంలో ఈ ప్రాంతంలో ఆగాడు. తిరిగి వెళ్లిన తర్వాత, వోల్గా నది నౌకాశ్రయ ప్రవేశం వద్ద ఉన్న ఒక ద్వీపంపై లైట్‌హౌస్ నిర్మించమని ఆజ్ఞాపించాడు. మొదట కలపతో కట్టారు. 1856 తుఫానులో అది కూలిపోయింది. తర్వాత ఇటుకలతో 20 అంతస్తుల ఎత్తులో మళ్లీ నిర్మించారు. కానీ కాలం గడిచేకొద్దీ కాస్పియన్ సముద్రం క్రమంగా వెనక్కి తగ్గుతూ వచ్చింది. ద్వీపం మొదట ఒడ్డుగా, తర్వాత పూర్తి నేలగా మారింది. 1930 నాటికి సముద్రం పూర్తిగా దూరమైంది. లైట్‌హౌస్ పని ఆగిపోయింది. 1990లలో ఒక చిన్న రేడియో స్టేషన్‌గా కొంతకాలం పనిచేసిన ఈ నిర్మాణం, ఇప్పుడు జాతీయ స్మారక చిహ్నంగా గుర్తింపు పొంది, వింత పర్యాటక ఆకర్షణగా మారింది.

# సైలెంట్‌గా వచ్చేసిన నాగశౌర్య ఫ్లాప్



టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో నాగశౌర్య హీరోగా నటించిన లేటెస్ట్ చిత్రమే 'బ్యాడ్ బాయ్ కార్తీక్'. పెద్దగా హడావుడి లేకుండానే థియేటర్స్‌లో వచ్చిన ఈ చిత్రం అసలు వచ్చినట్టు కూడా చాలామందికి తెలియదు. అయితే ఈ సినిమా ఇప్పుడు ఓటిటిలో కూడా చప్పుడు లేకుండా వచ్చేసింది. ఈ చిత్రాన్ని అమెజాన్ ప్రైమ్ వీడియో సొంతం చేసుకోగా అందులో ఇవాళ్టినుంచే సినిమా అందుబాటులోకి వచ్చేసింది. సో ఈ ఫ్లాప్ చిత్రాన్ని చూడాలి అనుకునేవారు అమెజాన్‌లో చూడొచ్చు. ఇక ఈ చిత్రాన్ని కొత్త దర్శకుడు రమేష్ దేసిన తెరకెక్కించాడు. కేవలం యాక్షన్ పార్ట్ వరకు బాగా తీసి మిగతా కథా కథనాలు అవుట్ డేటెడ్‌గా నడిపించడంతో సినిమా భారీ ఫ్లాప్ అయ్యింది. ఇక ఈ చిత్రంలో నటి శ్రీదేవి విజయ్‌కుమార్, సముద్రఖని తదితరులు కీలక పాత్రల్లో నటించగా విధి యాదవ్ హీరోయిన్‌గా నటించింది. అలాగే హరీష్ జైరాజ్ సంగీతం అందించిన సినిమాని శ్రీనివాసరావు చింతలపూడి నిర్మాణం వహించారు.

## హాట్ స్టార్!



కోమలీ ప్రసాద్


## డ్రాగన్ ట్రీట్ కోసం ముంబయికి తారక్

మ్యాన్ ఆఫ్ మాసెస్ జూనియన్ ఎన్టీఆర్ పుట్టినరోజు పురస్కరించుకుని మే 20న ప్రశాంత్ నీల్ మూవీకి సంబంధించిన ట్రీట్ ఇచ్చేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు. అయితే, ఒకరోజు ముందుగానే అంటే మే 19న అర్ధరాత్రి 'డ్రాగన్' చిత్రానికి సంబంధించిన మొదటి గ్లింప్స్‌ను విడుదల చేసేందుకు చిత్ర బృందం సిద్ధమైంది. ఈ టీజర్ లాంచ్ కోసం ఎన్టీఆర్ స్వయంగా ముంబయి వెళ్లనున్నట్టు తెలుస్తోంది. అక్కడ నేషనల్ మీడియా సమక్షంలో ఈ ఫస్ట్‌లుక్‌ను ప్రెజెంట్ చేయనున్నట్టు సమాచారం. 'సలార్' తర్వాత ప్రశాంత్ నీల్‌నుంచి వస్తున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు ఉన్నాయి. సౌత్ సినిమాలకు నార్త్ మార్కెట్‌లో ఉన్న క్రేజ్‌ను దృష్టిలో ఉంచుకుని, ఈ సినిమా ప్రమోషన్లను ముంబై నుంచే గ్రాండ్‌గా మొదలుపెట్టాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఇక ఈ సినిమాలో రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటిస్తుండగా రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నాడు. ఇక ఈ చిత్రాన్ని జూన్ 11, 2027లో రిలీజ్ చేసేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు.



## పెద్దిలో గౌర్నాయుడిగా..

మెగా పవర్ స్టార్ రామ్‌చరణ్ నటిస్తున్న 'పెద్ది' చిత్రానికి సంబంధించి మే 18న ట్రైలర్ లాంచ్ కానుంది. దీనికి ముందే చిత్ర బృందం కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ పోషిస్తున్న 'గౌర్నాయుడు' పాత్రకు సంబంధించిన ఒక చిన్న గ్లింప్స్‌ను తాజాగా విడుదల చేసి అభిమానులకు సర్‌ప్రైజ్ ఇచ్చింది. ఈ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాలో శివరాజ్ కుమార్ కుస్తీ శిక్షకుడిగా నటిస్తున్నారు. ఒక క్రికెటర్‌గా ఉన్న పెద్దిని, తన కఠినమైన శిక్షణ ద్వారా మల్లయోధుడిగా ఆయన ఎలా మార్చారనేది వీడియోలో చూపించారు. ఇక చరణ్‌ను పహిల్వాన్‌గా మార్చడంలో గౌర్నాయుడు ఎలాంటి శిక్షణ ఇవ్వబోతున్నాడనేది మనకు వెండితెరపై అద్భుతంగా చూపెట్టేందుకు చిత్ర యూనిట్ రెడీ అయినట్టు ఈ గ్లింప్స్ చూస్తే అర్థమవుతుంది. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రంలో జాన్వీకపూర్ కథానాయికగా నటిస్తుండగా, ఏఆర్ రెహమాన్ సంగీతాన్ని అందిస్తున్నాడు. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీశ్ కిలారు ఈ చిత్రాన్ని ప్రొడ్యూస్ చేస్తుండగా జూన్ 4న వరల్డ్‌వైడ్‌గా మూవీ గ్రాండ్ రిలీజ్ కానుంది.






## ట్రోలర్స్‌కు ఆలియా కౌంటర్


కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్లో బాలీవుడ్ నటి అలియా హొయలొలికించారు. అయితే, ఈ వేడుకలో ఆమెపై కొన్ని విమర్శలు వచ్చాయి. తాజాగా కొందరు ఆమెను ట్రోల్ చేయగా.. వాళ్లకు అలియా తన స్టైల్లో కౌంటర్ ఇచ్చారు. తన ఫ్యాషన్ ఎంపికలతో అందరి దృష్టిని ఆమె ఆకర్షించగా.. రెడ్ కార్పెట్‌పై అంతర్జాతీయ ఫొటోగ్రాఫర్లు ఆమెను పట్టించుకోలేదని సోషల్ మీడియాలో కొన్ని పోస్టులు, వీడియోలు వైరల్ అయ్యాయి. "అయ్యో పాపం.. మిమ్మల్ని అక్కడ ఎవరూ గుర్తించలేదు" అని ఒక నెటిజన్ కామెంట్ పెట్టగా.. దీనికి అలియా రిప్లై పెట్టారు. "అయ్యో పాపం అనే మాట ఎందుకులెండి.. మీరు నన్ను గుర్తించారు కదా..!" అని చమత్కారంగా సమాధానమిచ్చారు. ఈ రిప్లై వైరల్ అవుతుండగా.. ట్రోలర్స్‌కు ఎలా బుద్ధి చెప్పాలో మీకు బాగా తెలుసంటూ అలియాను ప్రశంసిస్తున్నారు. మే 12నుంచి 23 వరకు కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ ఫ్రాన్స్ వేదికగా జరుగుతుంది. ఇప్పటికే పలువురు సెలబ్రిటీలు వారి ఫ్యాషన్ దుస్తులతో ఆకర్షించారు. అలియా భట్ రెడ్ కార్పెట్‌పై మెరవగా.. మరో నటి ఊర్వశీ రౌతేలా లుక్ బాగా వైరలైంది. ఊర్వశీ లుక్ కేన్స్ చరిత్రలోనే అత్యంత విలువైనదని ఫ్యాషన్ నిపుణులు చెప్పారు. ఆమె ధరించిన క్రిస్టల్ గౌను ధర దాదాపు రూ.1,491 కోట్లు ఉంటుందని సమాచారం.

## టామ్‌క్రూజ్ సినిమా కోసం తెలుగు డైరెక్టర్?

విజయవంతమైన 'మిషన్ ఇంపాజిబుల్' చిత్రాలతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారు హాలీవుడ్ కథానాయకుడు టామ్ క్రూజ్. ప్రస్తుతం ఆయన 'డిగ్గర్' అనే సినిమాతో అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం నిర్మాణానంతర పనుల్లో ఉన్న ఈ హాలీవుడ్ చిత్రం అక్టోబరు 2న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈలోగానే తన తదుపరి సినిమాకి సంబంధించి ఆసక్తికర వార్త బయటకొచ్చింది. ఇప్పుడాయన పారామౌంట్ పిక్చర్స్ సంస్థలో 'డూపెల్‌గాంగర్' అనే స్పై థ్రిల్లర్ చిత్రం చేసేందుకు సిద్ధమవుతున్నట్టు తెలిసింది. దీన్ని తెలుగు మూలాలున్న యువ దర్శకుడు అనీష్ చాగంటి తెరకెక్కించే అవకాశముందని హాలీవుడ్ మీడియాలో వార్తలు వినిపిస్తున్నాయి. 2018లో వచ్చిన 'సెర్చింగ్' అనే చిత్రంతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు అనీష్. ఆయన.. డాన్ ఫ్రే కలిసి రాసిన 'డూపెల్‌గాంగర్' స్క్రిప్ట్‌నే పారామౌంట్ సంస్థ కొనుగోలు చేసినట్టు తెలిసింది. ఇప్పుడా స్పై థ్రిల్లర్ కథతోనే టామ్ క్రూజ్‌నే అనీష్ సంప్రదించినట్టు తెలిసింది. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ విషయమై వీళ్లిద్దరి మధ్య పలుమార్లు చర్చలు జరిగినట్లు సమాచారం. దీనిపై టామ్ నుంచి సూత్రప్రాయంగా అంగీకారం లభించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి.



## మొత్తానికి మెగాఫోన్ పట్టి..




ఇప్పటివరకూ నటుడిగా, గాయకుడిగా, గేయరచయితగా తన ప్రతిభను చాటుకున్న రామ్ పోతినేని.. ఇప్పుడు దర్శకుడిగా తొలి చిత్రాన్ని రూపొందించేందుకు సిద్ధమయ్యారు. తన 23వ సినిమాకు తానే దర్శకత్వం వహిస్తున్నట్టు ప్రకటించారు. నేడు తన పుట్టినరోజు సందర్భంగా స్వీయ దర్శకత్వంలో రానున్న సినిమా విశేషాలు పంచుకున్నారు. ప్రస్తుతానికి 'రాపో23'గా సినిమా ప్రచారంలో ఉంది. సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కించనున్నారు. 'రాపో సినిమాటిక్స్' బ్యానర్‌పై కృష్ణ పోతినేని దీన్ని నిర్మించనున్నారు. ఇందులో రామ్ 'వీర' పాత్రలో కనిపించనున్నారు. లెదర్ జాకెట్‌తో వెనకవైపు నిలబడి ఉన్న ఆయన లుక్ స్టైలిష్‌గా ఆకట్టుకుంటోంది. పోస్టర్‌ను పంచుకుంటూ 'ఒంటరి తోడేలు కథ ఇది' అనే ట్యాగ్‌లైన్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఈ కథను కూడా రామ్ స్వయంగా సిద్ధం చేసినట్లు సమాచారం. జూన్‌లో రెగ్యులర్ చిత్రీకరణ ప్రారంభించి, డిసెంబర్‌లో సినిమాను విడుదల చేయాలని నిర్మాతలు భావిస్తున్నారు. త్వరలోనే దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడించనున్నారు. రామ్ పోతినేని యూట్యూబ్‌లో హిందీ డబ్బింగ్ సినిమాలతో నార్త్ ఇండియాలో భారీ క్రేజ్ సొంతం చేసుకున్నారు. హిందీ డబ్బింగ్ సినిమాల ద్వారా 2 బిలియన్లకు పైగా వ్యూస్ సాధించిన తొలి సౌత్ ఇండియన్ హీరోగా రికార్డు సృష్టించారు. 'కందిరీగ', 'నేను శైలజ', 'ఉన్నది ఒక్కటే జిందగీ', 'హలో గురు ప్రేమ కోసమే', 'డబుల్ ఇస్మార్ట్' సహా 9కి పైగా సినిమాలు 100 మిలియన్ల క్లబ్లో చేరాయి. యూట్యూబ్‌లో మిలియన్ సబ్‌స్క్రైబర్స్ మార్క్ అందుకున్న తొలి టాలీవుడ్ హీరోగా గుర్తింపు పొందారు. 'ఇస్మార్ట్ శంకర్' చిత్రం రూ.65 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసి రామ్ కెరీర్లో బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. 11 ఏళ్ల వయసులోనే 'ఆడయాళం' షార్ట్ ఫిలింలో నటించి యూరోపియన్ ఫిల్మ్ ఫెస్టివల్లో ఉత్తమ నటుడు అవార్డు అందుకున్నారు.